

నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.



# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 23 • పేజీలు : 8 • బుధవారం 23 అక్టోబరు 2024 • వెల : రూ. 5.00 Published from : Vijayawada | Visakhapatnam | Srikakulam | Rajahmundry | Kurnool | Guntur | Ongole | Nellore Tirupati


## అమిత్‌షాకు శుభాకాంక్షల వెల్లువ



- 62వ ఏట అడుగిడిన హోంమంత్రి
- మోదీతో విడదీయరాని బంధం ఏర్పాటు

**న్యూఢిల్లీ,అక్టోబరు 22 :** బీజేపీ అపరచాణ క్యుడిగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా 60వ పుట్టిన రోజు సందర్భంగా మిగతా 7లో

## సవాళ్ల సమయంలోనూ అభివృద్ధి బాట

- నూతన అవకాశాలను అందిపుచ్చుకుంటున్న భారత
- ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి



**న్యూఢిల్లీ,అక్టోబరు 22 :** ప్రపంచం సవాళ్లను ఎదుర్కొంటున్న వేళ కూడా నూతన వృద్ధి అవకాశాలను అందిపుచ్చుకోవడంలో భారత్ మెరుగైన స్థానంలో మిగతా 7లో

## విమానాలకు బాంబు బెదిరింపులు..

- మరో 10 ఇండిగో విమానాలకు బెదిరింపులు



**న్యూఢిల్లీ,అక్టోబరు 22 :** భారత్‌కు చెందిన విమానాలకు బాంబు బెదిరింపుల పర్వం ఆగడం లేదు. వరుసగా వస్తున్న ఈ బాంబు బెదిరింపు ఘటనలు అటు విమానయాన అధికారుల్లో, ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. గడిచిన 10 రోజుల్లో దాదాపు 100కుపైగా విమానాలకు బెదిరింపులు మిగతా 7లో

- ◆ డ్రోన్ టెక్నాలజీ.. భవిష్యత్తులో గేమ్ ఛేంజర్
- ◆ నాటు ఐటి..నేడు డ్రోన్‌తో భవిష్యత్ కార్యక్రమాలు
- ◆ అభివృద్ధిలో దీని పాత్ర అత్యంత ప్రాధాన్యం
- ◆ డ్రోన్లతో శాంతిభద్రతలను కూడా కాపాడవచ్చు
- ◆ డ్రోన్లతో రౌడీషీటర్ల కదలికలపై నిఘా
- ◆ అమరావతి డ్రోన్ సమ్మిట్ -2024 ప్రారంభం
- ◆ సదస్సును ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- ◆ పాల్గొన్న కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు
- ◆ రెండు రోజుల పాటు జరగనున్న డ్రోన్ సమ్మిట్
- ◆ డ్రోన్ రంగంలో సవాళ్లు, భవిష్యత్ అవకాశాలపై చర్చ
- ◆ పెరుగుతున్న డ్రోన్ల వినియోగాన్ని అందిపుచ్చుకునేందుకు సిద్ధంగా ఉన్నాం





# ఎపిని డ్రోన్ హబ్‌గా రూపొందించాలి

### అమరావతి డ్రోన్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబు నాయుడు

**అమరావతి,అక్టోబరు 22 (ఆంధ్రపత్రిక):** డ్రోన్ టెక్నాలజీ.. భవిష్యత్తులో గేమ్ ఛేంజర్ కానుందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఇప్పుడు నిజమైన సంపద డేటా. భవిష్యత్తులో దేశానికైనా, కంపెనీకైనా అదే కీలకం. డేటాకు ఏఐను అనుసంధానిస్తే అద్భుతాలు సృష్టించవచ్చని అన్నారు. ఇటీవల విజయవాడ వరదల్లో డ్రోన్లు వినియోగించి ఆహారం, తాగు నీరు అందించామని చెప్పారు. మంగళగిరిలోని సీకే కన్వెన్షన్‌లో నిర్వహించిన 'అమరావతి డ్రోన్ సమ్మిట్' ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. ఐటీ, నాలెడ్జ్ ఎకానమీలో మిగతా 7లో

## రష్యా పర్యటనలో ప్రధాని మోదీ

- పుతిన్‌తో భేటీ అయిన ప్రధాని నరేంద్ర మోదీ
- బ్రిక్స్ సదస్సులో పుతిన్‌తో మోదీ చర్చలు
- రష్యాతో భారతదేశానికి చారిత్రాత్మక సంబంధాలు
- బ్రిక్స్ కూటమి 16వ శిఖరాగ్ర సదస్సు ప్రారంభం
- కూటమి విస్తరణ తర్వాత ఇదే తొలి శిఖరాగ్ర సదస్సు



**రష్యా,అక్టోబరు 22 :** 16వ బ్రిక్స్ సదస్సులో పాల్గొనేందుకు ప్రధాని నరేంద్ర మోదీ రష్యాలోని కజాన్ చేరుకున్నారు. ఈ సందర్భంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తో ఆయన ద్వైపాక్షిక సమావేశాల్లో పాల్గొన్నారు. అనంతరం చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, మిగతా 7లో

## వాట్సప్ ద్వారానే పౌర సేవలు

- ఎపి ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందం - సర్టిఫికెట్ల కష్టాలకు చెక్..: మంత్రి లోకేశ్



**అమరావతి,అక్టోబరు 22 (ఆంధ్రపత్రిక):** ఏపీలో పౌర సేవలు మరింత సులభతరం కానున్నాయి. ఈ మేరకు మెటా- ఏపీ ప్రభుత్వం మధ్య ఒప్పందం కుదిరింది. ఈ సంద ర్భంగా ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ..యువగళం హామీలు నెరవేర్చడంలో మిగతా 7లో



## డిస్టిలరీల్లో సీఐడీ సోదాలు

- ◆ ఏపీలో పలుచోట్ల డిస్టిలరీల్లో సీఐడీ తనిఖీలు
- ◆ మద్యం దుకాణాలు, తయారీ కేంద్రాల్లో సోదాలు
- ◆ ఏకకాలంలో 30 చోట్ల 20 బృందాలు తనిఖీలు

7లో

## అనంతపురంలో నీటమునిగిన కాలనీలు

- ◆ అనంతపురంలో పండమేరు వాగు ఉధృతి..
- ◆ బాధిత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలింపు
- ◆ హైదరాబాద్-బెంగళూరు రహదారిపై నిలిచిన రాకపోకలు..
- ◆ సహాయక చర్యలు చేపట్టిన అధికారులు
- ◆ వరద ప్రవాహం పెరుగుతుండడంతో ఇళ్లపైకి ఎక్కిన ప్రజలు



**అనంతపురం,అక్టోబరు 22 (ఆంధ్రపత్రిక):** అనంతపురంలో సోమవారం రాత్రి భారీ వర్షం కురిసింది. దీంతో నగరానికి ఆనుకుని ఉన్న పండమేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. వరదతో వాగుకు ఇరువైపులా ఉన్న కాలనీలు పూర్తిగా నీట మునిగాయి. వరద మిగతా 7లో

## ఎలాంటి అవినీతిని సహించం

- ◆ మాదక ద్రవ్యాల నిర్మూలనపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు
- ◆ వ్యవస్థపై నమ్మకం కలిగేలా శాంతి భద్రతల పర్యవేక్షణకు ఆదేశం ఇచ్చాం...
- ◆ మంత్రి నాదెండ్ల మనోహర్ వార్నింగ్..



**అమరావతి,అక్టోబరు 22 (ఆంధ్రపత్రిక):** ఉచిత ఇసుక విధానంలో ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉందని ఆంధ్రప్రదేశ్ మంత్రి మిగతా 7లో

## విజయవాడ మెట్రోను అమరావతికి అనుసంధానించాలి



- ◆ కేంద్ర మంత్రి ఖట్టర్‌తో మంత్రి నారాయణ భేటీ
- ◆ విశాఖ,విజయవాడ మెట్రోరైల్ ప్రాజెక్టులపై చర్చ
- ◆ ప్రాజెక్టులపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి
- ◆ ప్రతిపాదనలు కూడా కేంద్రానికి పంపామన్న నారాయణ
- ◆ ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన ఖట్టర్

**న్యూఢిల్లీ,అక్టోబరు 22 :** కేంద్రమంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో ఏపీ మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణ మంగళవారం దిల్లీలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా విశాఖ, విజయవాడ మెట్రో ప్రాజెక్టులపై కీలకంగా చర్చించారు.విశాఖ, విజయవాడ మెట్రోపై మిగతా 7లో



## గతంలో అనేక దాడులు

- ◆ జగన్ హయాంలో పోలీస్ వ్యవస్థ నిర్వీర్యం
- ◆ వైసిపి నాయకులకు మేము సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు
- ◆ ప్రజలకే తాము జవాబు దారితనంగా ఉంటాం
- ◆ హోంమంత్రి అనిత

**అమరావతి,అక్టోబరు 22 (ఆంధ్రపత్రిక):** వైసీపీ ప్రభుత్వంలో గాడి తప్పిన వ్యవస్థలను తిరిగి గాడిలోకి తీసుకువస్తున్నామని మిగతా 7లో

## బంగాళాఖాతంలో బలపడిన అల్పపీడనం



- ◆ నేడు వాయుగుండంగా మారనున్న అల్పపీడనం
- ◆ రేపు తుఫాన్‌గా బలపడనున్న వాయుగుండం
- ◆ ఒడిశా-బెంగాల్ మధ్య తీరం దాటే అవకాశం
- ◆ ఎపిలోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం
- ◆ మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లొద్దని అధికారులు సూచన

**అమరావతి,అక్టోబరు 22 (ఆంధ్రపత్రిక):** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం 'దానా' తుఫానుగా మారిందని భారత వాతావరణ శాఖ (ఐఎండి) మంగళవారం పేర్కొంది. ఇది ఒడిశా, పశ్చిమబెంగాల్ తీరాలవైపు పయనిస్తోందని, వచ్చే మూడు రోజుల పాటు మిగతా 7లో

ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు

# 'అమరభాష' బతికేనా?

సంస్కృతం భరత జాతి సంపద. భారత జాతీయ భాషగా ప్రకటించండంటూ న్యాయస్థానాల చుట్టూ తిరగాల్సి రావడమే విషాదం. ఈ అంశంపై సుప్రీంకోర్టులో ఆ మధ్య ఓ ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం దాఖలైంది. దీనిని అప్పుడే సుప్రీం కోర్టు కొట్టేసింది. "దీనికి రాజ్యాంగ సవరణ అవసరం. ఇది పాలసీలకు సంబంధించిన విషయం. దీనిని మేం మార్చలేం. దీనిపై చర్చించడానికి సరియైన వేదిక పార్లమెంట్" అనిసుప్రీం ధర్మాసనం ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. హిందీతో పాటు సంస్కృతాన్ని కూడాజాతీయ భాషగా పేర్కొనాలని గుజరాత్ మాజీ అదనపు సెక్రటరీకెజి వంజార పిల్ వేశారు. సంస్కృత ఉచ్చారణలో జీవశక్తి ఉంటుందని,మెదడు చురుక్కుగా పని చేయడానికి ఉపయోగపడుతుందని, లయబద్ధమైన ఉచ్చారణ వల్ల పిల్లల్లో జ్ఞాపకశక్తి కూడా పెరుగుతుందన్నది ఆయన వాదన. సంస్కృతాన్ని జాతీయ భాషగా చేయడం వల్ల హిందీ,ఇంగ్లిష్ భాషలకు వచ్చే నష్టం ఏమీ లేదని ఆయన భావం. వంజార ఆలోచనలు,ఆశయం అభినందనీయం. లోక్ సభ చర్చలు, ప్రతి చర్చల్లోని రాజకీయ కోణాలు ఎలా ఉన్నా,మనదైన గొప్ప భాషకలకాలం మన్నడానికి ప్రతి ఒక్కరూ సహకరించడమే సహేతుకం. అవసరార్థం,బతుకు తెరువు కోసం ఇంగ్లిష్ భాష అత్యవసరమైననేటి కాలంలో,స్థానిక భాషల ప్రస్థానం ప్రశ్నార్థకంగా మారింది. బ్రిటిష్ పాలనలోలార్డ్ మెకాలే రుద్దిన విద్యా విధానం వల్ల మనం చాలా నష్టపోయాం. వాటిల్లో మన భాషలుకూడా ఉన్నాయి. 'త్రిభాషా సూత్రం' చాలా కాలం చాలా రాష్ట్రాల్లో బాగానే అమలయ్యింది. తమిళనాడు వంటి కొన్ని చోట్ల హిందీ విషయంలోతీవ్ర వ్యతిరేకత వచ్చింది. భాషాభిమనం ఆహ్వానించ తగినదే. దురాభిమానమే కొంపలు ముంచుతుంది. ఈ తీరు వల్ల ఆ యా రాష్ట్రాల్లో జీవించే అన్యభాషీయులకు పెద్ద అన్యాయం జరుగుతోంది. మాతృభాష /స్థానిక భాష,దేశంలో ఎక్కువమంది మాట్లాడే హిందీ,ప్రపంచభాషగా చెలామణి అవుతున్న ఇంగ్లిష్... ఇలా మూడు భాషలుచదవడం వల్ల ఎంతో ప్రయోజనం ఉందని భాషా శాస్త్రవేత్తలు కూడా అనేకమార్లు చెప్పారు. అందులో నిజముందని నమ్మవచ్చు. కొన్ని విద్యాలయాలలో ఇంగ్లిష్ తో పాటు కొన్ని విదేశీ భాషలు కూడా అందుబాటులో ఉన్నాయి. బహుభాషలు నేర్చుకోవడం తప్పేమీ కాదు. పైగా ఎన్నో ప్రయోజనాలు కూడా ఉన్నాయి. అదే సమయంలో,మనదైన సర్వ విజ్ఞానమంతా నిక్షిప్తమై ఉన్న సంస్కృతాన్ని కూడా తప్పకుండా చదవాలి. అత్యంత ప్రాచీనమైన మన భాషను కాపాడుకోవడంతో పాటుమన ప్రాచీన జ్ఞాన సంపద మళ్ళీ మనకు దగ్గరవుతుంది. మనదేశంలో సంస్కృతం చదివేవారి సంఖ్య పూర్తిగా తగ్గిపోయింది. మార్కుల స్కోరింగ్ నెపంతో కొందరు విద్యార్థులు మాతృభాషను వీడి సంస్కృతం వైపు మొగ్గు చూపిస్తున్నారు. ఇది కేవలం మార్కుల మీద ప్రేమ తప్ప భాషాభిమానం కాదు. ఈ ఆలోచనా విధానంవిద్యా విధానాల లోని లోపాల వల్ల మాత్రమే వచ్చింది. ఇంగ్లిష్ భాషను నేర్చుకోవడం వల్ల ఎన్నో పుస్తకాలు చదవగలుగుతున్నాం,అర్థం చేసుకోగలుగుతున్నాం,పది దేశాలు తిరిగి నెట్టుకు రాగలుగుతున్నాం. అదే స్ఫూర్తి సంస్కృత భాషను అధ్యయనం చేయడంలోనూ చూపిస్తే? గొప్ప జ్ఞానం అబ్బిజీవశక్తి ఇబ్బడి ముబ్బడిగా పెరుగుతుందని పెద్దలు చెప్పిన మాటలు సత్యవాక్కులు. దేశంలోని వివిధ విద్యాలయాల లోని కోర్సుల్లో ఉండే సంస్కృతం విషయంలో పరీక్షలు రాసే సమయంలో ఎక్కువ మంది ఎక్కువ శాతం సంస్కృతం కంటే ఇంగ్లిష్ లేదా మాతృభాష / స్థానిక భాషలను ఎంచుకుంటున్నారు. 'దేవనాగరి' లిపిని ఎంచుకుంటేనే సంస్కృత భాషా పరంగా సంపూర్ణమైన న్యాయం జరుగుతుంది,ప్రయోజనం సిద్ధిస్తుందని చెప్పవచ్చు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ కూడా ఈ విషయాన్ని పదే పదే గుర్తుచేస్తున్నారు కానీ ఆచరణలో అది జరగడం లేదు. దీనిపై కేంద్రంతో పాటు ,రాష్ట్ర ప్రభుత్వాలు కూడా నిబద్ధతతో దృష్టి సారించాలి. మన జ్ఞానమంతా వేదాల్లోనే ఉందని కదా మన పెద్దలు చెప్పారు. మన శాస్త్రాలన్నీ మొన్నటి వరకూ సంస్కృతంలో ఉన్నాయని కదా వారి వాదన. మన దేశాన్ని దురాక్రమించిన అనేక దేశస్తులుమన సంపదతో పాటుమన వేద సర్వస్వాన్నిపట్టుకెళ్ళిపోయి,మనవారితోనేఆ విశేషాలు తెలుసుకొని వారి భాషల్లోకి అనువదించుకున్నారనే వేదనామయమైన వాదనలు మనకు తరచూ వినపడుతూ ఉంటాయి. మన శాస్త్రాలు చదివి, రహస్యాలు తెలుసుకొని తిరిగి మనకే వాటిని అమ్మే దుస్థితులు వచ్చాయన్నది సంప్రదాయవాదుల వేదన. ఇటువంటి దుస్థితిలోనూ మన దేశంలో ఇప్పటికీ సంస్కృతం మాట్లాడేవారు ఉండి ఉండడంమన అదృష్టం. కర్ణాటకలోని మత్తూరు అనే గ్రామంలో అందరూ పూర్తిగా సంస్కృతంలోనే మాట్లాడుతారు. అది వారికి వాడుక భాష, వ్యావహారిక భాషగా ఉండడంగొప్ప విశేషం. ఈ ఊరును ఆదర్శంగా తీసుకొనే ప్రయత్నంలో కొందరు ఇప్పుడిప్పుడే ముందుకు వస్తున్నారు. మన దేశ నాగరికత విలసిల్లిన గత చారిత్రక వైభవంలో సంస్కృతం స్థానం శిఖరాయమానం. గ్రీకు,ల్యాటిన్,జర్మన్,ఫ్రెంచ్ మొదలైన భాషలుఇంకా విలసిల్లుతున్నాయి. వాటిల్లోని అనేక పదాలకు -సంస్కృత పదాలకు ఎంతో సారూప్యత ఉందని గమనించవచ్చు. భారతీయ భాషలతో పాటు అనేక ప్రపంచ భాషలకు కూడా సంస్కృతమే మూలమనే వాదన కూడా ఉంది. ఈ అంశంపై ఇంకా విస్తృతంగా అధ్యయనం జరగాల్సి వుంది. శబ్దశక్తి అపారంగా కలిగి,శ్రావ్యతలో తలమానికంగా నిలిచి,గొప్ప చారిత్రక నేపథ్యం కలిగి వున్న సంస్కృతం ఇంకా ఎన్నో రెట్లు ప్రచారంలోకి రావాలి. వాడుక పెరగాలి. మన వికాసానికి దోహదకారిగా నిలుపుకోవాలి. అమరభాషను మరవకుండా అధ్యయనం పెంచుకుంటూ ముందుకు సాగడం వివేక శోభితం, విజ్ఞాన భరితం. ప్రభుత్వాలు,ప్రజలు కలిసి సాగితేనే సర్వ సంకల్పాలు నెరవేరుతాయి.

# రాష్ట్రాలకు ఆదాయంగా మద్యం

ఉమ్మడి ఎపిలోని రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏ పార్టీ అధికారంలో ఉన్నా మద్యాన్ని ఆదాయంగా చూస్తున్నా యే తప్ప..మరోటి కాదు. మద్య నిషేధంతో ప్రజలకు మేలు చేసే ఆలోచనలు తేకుండా పోతున్నాయి. తమ ఎన్నికల హామీల అమలు, రాష్ట్రాన్ని నడిపేందుకు మద్యం ప్రధాన ఆదాయవనరుగా మారింది. ఈక్రమంలో మద్య నిషేధం కావచ్చు..పరిమిత మద్యం విధానం కావచ్చు..అమలు కావడం లేదు. మద్యంతో సంసారాలు గుల్ల అవుతున్నాయి. ప్రజలు తాగుడుకు బానిసలు అవుతున్నారు. ఇవేవీ ప్రభుత్వం ఆలోచించ డం లేదు. ముఖ్యంగా యువత గుట్కా, మద్యం, మత్తు పదార్థాలు, గంజాయి వంటి వాటికి బానిసలు అవుతున్నారు. దీనినుంచి బయటపడే ఆలోచన చేయడం లేదు. నిజానికి మద్యాన్ని నియంత్రించాలి. అందరికీ అందుబాటు లో ఉంచకుండా చూడాలి. తాగుడు వల్ల కుటుంబాలు సర్వ నాశనం అవుతాయని, నేరాలు పెరుగు తాయని, ముఖ్యంగా మహిళలపై హింస పెచ్చరిల్లుతుందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. నేపథ్యంలోనే మద్యనిషేధం, మద్యంపై నియంత్రణ వంటి డిమాండ్లు ముందుకొచ్చాయి. మనకున్న సామాజిక, ఆర్థిక పరిస్థితులరీత్యా ఇలాంటి సమాజ, కుటుంబ శ్రేయస్సుకు దోహదపడే మద్యం విధానాన్ని అనుసరించాలి. ఆదాయాన్ని పెంచుకోవటానికో, మద్యం ప్రియులను సంతృప్తిపరచటానికో, అనుయా యుల ఆదాయ వృద్ధికో మద్యం పాలసీ ఉండరాదు. కుటుంబ పోషణకే చాలీచాలని ఆదాయాలతో సతమతమవుతున్న కోట్లాదిమంది పేదలూ, సామాన్యులూ ఉన్న సమాజం మనది. అలాంటి కుటుంబాలు మరింతగా దిగజారిపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే! మద్యపానాన్ని నిరుత్సాహపరిచే దీర్ఘకాలిక ప్రణాళికతో ముందుకు సాగాలి. కానీ అలా జరగడం లేదు. గంజాయి, మత్తు పదార్థాలను అరికట్టే క్రమంలో మద్యం నియంత్రణపైనా ప్రభుత్వాలు దృష్టి పెట్టాలి. దీనిని ఆదాయంగా చూడకుండా ప్రజల జీవితాలను గుల్ల చేసేదిగా చూడాలి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత ఐదేళ్లు పాలించిన జగన్ మద్యాన్ని సొంత ఆదాయవనరుగా చేసుకుని చీప్ లిక్కర్ అమ్మకాలతో వేలకోట్లు దండుకున్నారని విపక్ష టిడిపి, బిజెపిలు ఆరోపించాయి. మద్యం కొత్త బ్రాండ్లు వచ్చాయి. ఆదాయం దండిగా పెరిగింది. కానీ అభివృద్ది మాత్రం జరగలేదు. ఇలా చేయడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వంలో కూడా మద్యనిషేధమో లేదా పాక్షిక నిషేధమో ఎజెండాగ లేకుండా పోయింది. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన నూతన మద్య విధానం తాగుడును మరింత ప్రోత్సహించేదిగా ఉండడం ఆందోళన కరం. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన మద్యాన్ని, నాణ్యమైన విధానాన్ని తీసుకొస్తామని ఈ సందర్భంగా మంత్రులు చేసిన ప్రకటనలో నిజాయితీ కనిపించడం లేదు. నాణ్యత మాటల్లోనే కానీ, విధానంలో కనపడలేదు. పాత సిండికేట్ విధానాన్ని ఈ కొత్త పాలసీ మళ్లీ తెర మీదికి తెచ్చే అవకాశం కనిపిస్తోంది. ప్రభుత్వ దుకాణాల స్థానే ప్రయివేటు మద్యం షాపులను తీసుకురావడమంటేనే మద్యం అమ్మకాలను విచ్చలవిడిగా ప్రోత్సహించటం అవుతుంది. అధికార పార్టీకి చెందిన వారే పోటీపడి మద్యం దుకాణాలు దక్కించుకున్నారు.

# వ్యంగ్య చిత్రకారులలో సాటిలేని మేటి ఆర్.కె.లక్ష్మణ్





కార్టూన్ రంగ చరిత్రలో అనేక పాత్రలు సృష్టించబడినా, ఆర్.కె.లక్ష్మణ్ సృష్టించిన సామాన్య మానవుడు (కామన్ మాన్) అనితర సాధ్యమైన ప్రాచుర్యం పొందడం విశేషం. లక్ష్మణ్ వేసిన దాదాపు అన్ని రాజకీయ వ్యంగ్య చిత్రాలలో కూడా ఆయన విశేష వూహా చిత్రమైన సామాన్య మానవుడు దర్శనమిస్తాడు. బట్టతల, కళ్ళజోడు, గళ్ళకోటుతో ఉండే వ్యక్తి ప్రధానమంత్రి కార్యాలయం నుండి, గ్రామ కార్యాలయం వరకూ అన్ని చోట్ల దర్శనమిస్తూ, అక్కడ జరుగుతున్న విచిత్ర విషయాలకు సాక్షిగా నిలుస్తూ, చక్కటి హావ భావ ప్రకటన మాత్రమే చేస్తూ, ఎన్నడూ ఒక్క మాటకూడ మాట్లాడక పోవడం గమనార్హం. ఈ సామాన్య వ్యక్తి కార్టూన్ పాత్ర ఎంత ప్రసిద్ధి చెందిందంటే, ముంబాయిలో వర్లీ సముద్ర తీరంలో, సామాన్య వ్యక్తికి ఒక లోహ విగ్రహం ప్రతిష్ఠించారు. భారతదేశంలో ఒక కార్టూన్ పాత్రకు ఒక విగ్రహం ఉండటం ఇదొక్కచోట మాత్రమే కావడం విశేషాల్లోకి విశేషం. ఆర్.కె.లక్ష్మణ్ గా లబ్ధ ప్రతిష్టులైన రాశిపురం కృష్ణస్వామి అయ్యర్ లక్ష్మణ్ (అక్టోబర్ 23 1924 – జనవరి 26 2015) భారత దేశంలో పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్న వ్యంగ్య చిత్రకారులలో ఒకరు. ముంబాయి నుండి ప్రచురించ బడే ఆంగ్ల దిన పత్రిక టైమ్స్ ఆఫ్ ఇండియా లో ప్రతిరోజూ వ్యంగ్య చిత్రాలు వేస్తూ ఉండేవారు. కొన్ని దశాబ్దాలనుండి ఒకే వార్తా పత్రికలో పనిచేస్తూ, తన కార్టూన్లకు ఒక ప్రత్యేకతను సంతరించుకున్నారు. ఆయన ముఖ్యంగా రాజకీయ వ్యంగ్య చిత్రాలను వేస్తూ ఉండేవారు. లక్ష్మణ్ సృష్టించిన సామాన్య వ్యక్తి పాత్ర కార్టూన్ల చరిత్రలో అత్యంత పేరు తెచ్చుకున్న పాత్ర. రాజకీయ కార్టూన్లు వేసి భారత దేశంలో ఉన్న రాజకీయ నాయకులందరినీ ఆటపట్టించి, వారిమీద సద్విమర్శలు చేసి రాజకీయ రంగాన్ని సరైన పంథాలో నడిపించటానికి తనవంతు కృషి చేసిన ఘనత ఆయనకే దక్కింది. లక్ష్మన్ అంటే, రాజకీయ నాయకులందరికీ గౌరవం, అంతకుమించి ఎనలేని ప్రేమ. 2003లో తీవ్ర అస్వస్థులై ఆసుపత్రిపాలైనప్పుడు, దేశంలోని హేమాహేమీలందరూ ఆయన ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు ఆదుర్దాతో తెలుసుకోవడమే కీఆకుండా, నాటి ఉపరాష్ట్రపతి భైరవ్ సింగ్ షేకావత్ తో సహా చాలా మంది ఆసుపత్రికి వెళ్ళి పరామర్శించారు. ఆర్కే లక్ష్మణ్ మైసూర్ నగరంలో ఒక తమిళ కుటుంబంలో జన్మించారు. తండ్రి పాఠశాల ప్రధానోపాధ్యయులు. లక్ష్మణ్ ఆరుగురు సంతానంలో చిన్నవాడు. ఆయన అన్నలలో ఒకరైన ఆర్.కె. నారాయణ్ మాల్గుడి డేస్ కథలు రచించిన ప్రముఖ ఆంగ్ల రచయిత కావడం యాదృచ్ఛికం. చిన్నతన నుండి లక్ష్మణ్ కు బొమ్మల పుస్తకాలు చూసే అలవాటు ఉండేది. ఆంగ్ల పత్రికలైన స్ట్రాండ్ పంచ్, బైస్టాండర్ , వైడ్-వరల్డ్ , టిట్ బిట్స్ వంటి బొమ్మల కార్టూన్ పుస్తకాలను, తాను చదవటం నేర్వకముందే చూసేవాడు. బొమ్మల పుస్తకాలు చూస్తూ, మెల్లిగా గీతలు గీస్తూ బొమ్మలు వెయ్యటం మొదలు పెట్టారు. నేల మీద, గోడల మీద, తలుపుల మీద, ఎక్కడ పడితే అక్కడ రకరకాల బొమ్మలు వేసేవారు. తన ఉపాధ్యాయులనూ వదలక వాటి చిత్రాలుకూడ వేసారు. తాను వేసిన బోధి వృక్షం ఆకు బొమ్మను టీచర్లు కూడా మెచ్చుకున్నప్పుడు తానొక చిత్రకారుడిగా తయారయ్యే అవకాశం ఉన్నదని భావించారు. ఉన్నత పాఠశాల తరువాత, లక్ష్మణ్ బొంబాయి (ఇప్పటి ముంబాయి) లోని జె.జె ఇన్స్టిట్యూట్ ఆఫ్ అప్లైడ్ ఆర్ట్ లో చేరి బొమ్మలు వేయటం నేరుకోవటానికి, తన దరఖాస్తు చేశారు. కాని, ఆ పాఠశాల ప్రధాన అధికారి, అటువంటి బొమ్మలు వేసేవాడు తమ స్కూలులో విద్యార్థిగా ఉండ తగడు అని చేర్చుకోలేదని చెపుతారు. అయితే లక్ష్మణ్ ఆ తర్వాత అదే పాఠశాల... ఏ పాఠశాలలో బొమ్మలు వేయటం నేర్చుకోవటానికి ప్రవేశం లభించలేదో, దాని పక్కనే ఉన్న ప్రముఖ ఆంగ్ల దినపత్రికలో కొన్ని దశాబ్దాల పాటు వారి కార్టూనిస్ట్గా ఉండి ప్రపంచ వ్యాప్తంగా పేరు తెచ్చుకోవటం ఆయన అకుంఠిత దీక్షకు నిదర్శనం. చివరకు మైసూర్ విశ్వవిద్యాలయం నుండి బి.ఎ. చదివి పట్ట భద్రుడయి, చదువు కొనసాగిస్తూనే బొమ్మలు వేస్తూ , ఫ్రీలాన్స్ (స్వతంత్ర) చిత్రకారునిగా కొనసాగారు. ఆ కాలంలోనె "స్వరాజ్య" అన్న పత్రికలో కార్టూన్లు వేశారు. అలాగే, నారద అనే కార్టూన్ సినిమాకు కూడా బొమ్మలు వేశారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల**

# పోలీసు వ్యవస్థలో ఆత్మ స్థైర్యాన్ని నింపాలి

బ్రిటిష్ ప్రభుత్వం, 17 ఆగష్టు 1860 నాడు పోలీస్ కమీషన్ ఏర్పాటు చేసింది. పోలీస్ కమీషన్ తన, నివేదికను 3 అక్టోబర్ 1860, నాడు సమర్పించింది. భారత దేశం లోని పోలీసు సంస్థల గురించిన వివరాలను సేకరించడం, పోలీసు వ్యవస్థలో కొన్ని సంస్కరణలను చేయటం, ఉన్న వాటిని అభివృద్ధి చేయటం గురించి సలహాలు ఇవ్వటము ఈ పోలీసు కమీషన్ విధులు. 22వ మార్చి, 1861న పోలీసు నియంత్రణ కోసం ఒక చట్టం అలా ఏర్పడింది. దీని ఆధారంగానే, నేటికీ అమలులో ఉన్న పోలీస్ చట్టము 1861 ఏర్పడింది. శత్రువుల నుంచి దేశాన్ని కాపాడే వారు సైనిక జవానులైతే, అంతర్గత శత్రువుల నుంచి ప్రజలను కాపాడి, భద్రతకు భరోసా ఇచ్చేది, సామాజిక ఆస్తులను సంరక్షించేది పోలీసులు. శాంతి భద్రతలను అదుపులో పెట్టడం, నేరగాళ్ళను నియంత్రించడం పోలీసు కర్తవ్యం. అంతర్గత భద్రతను కాపాడే పనిలో పోలీసులు ప్రాణాలు సైతం అర్పిస్తున్నారు. విలువైనది ప్రాణం. అలాంటి ప్రాణాన్ని త్యాగం చేయడం అన్నది అత్యున్నత స్థాయి త్యాగం. పోలీసు విధి నిర్వహణ చాలా శ్రమతో కూడుకున్నది. ఇతర ఉద్యోగుల్లా కొన్ని గంటలకు మాత్రమే పరిమితమయింది కాదు. ఇరవై నాలుగు గంటల ఉద్యోగం ఒక్క పోలీసు ఉద్యోగమే. ప్రతి ఒక్కరు ఏ ఆపదకైనా ఆశ్రయించేది పోలీసులనే. ప్రభుత్వం అంటే ముందుగా గుర్తుకు వచ్చేది పోలీసే. శాంతి భద్రతలను సంరక్షిస్తూ, ప్రజల జీవితాలకు రక్షణ కల్పించేది పోలీసు వ్యవస్థ. ఆస్తులకూ రక్షణ కల్పిస్తూ, నేరాలు, విధ్వంసాలూ జరక్కుండా కాపాడేందుకు ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన వ్యవస్థ. పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేము, బాధ్యత కలిగిన ప్రతి పౌరుడు పోలీసేనన్నది నగ్న సత్యం..అత్యవసర సర్వీసుల చట్టం ప్రకారం క్రమశిక్షణతో పనిచేస్తూ, శాంతి భద్రతలను పరిరక్షించాల్సిన పోలీసు వ్యవస్థలో కానిస్టేబుళ్లు కనీసం ప్రాథమిక హక్కులకు కూడా నోచుకోవడం లేదు. బ్రిటిష్ పరిపాలన అంతమై డెబ్బది ఏడు వసంతాలు దాటుతున్నా, వారు రూపొందించిన పోలీసు వ్యవస్థలో, ఆశించిన స్థాయిలో, అధునిక సమకాలీన సమాజ పరిస్థితుల కనుగుణంగా, మౌలిక మార్పులు చోటు చేసుకోక పోవడం శోచనీయం. పెరుగుతున్న జనాభా దృష్ట్యా, ఇన్నేళ్ళుగా జరుగుతున్న రిక్రూట్మెంట్ తర్వాత కూడా, ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బంది కూడా తక్కువే. ఉన్న పోలీసు ఉద్యోగులు, వ్యయ ప్రయాసల కోర్చి అదనపు పని గంటలలో శక్తికి మించి శ్రమిస్తున్నప్పటికీ, వీరి శ్రమకు తగిన ఫలితం లభించక పోగా, పడిన కష్టానికి కనీస గుర్తింపునకు సైతం నోచుకోవడం లేదు. ఇతర



ప్రభుత్వ శాఖల ఉద్యోగుల వలె, పోలీసు సిబ్బందికి కనీస సెలవులు, పండగ సెలవులు కూడా వర్తింపక పోవడాన్ని బట్టి వారి ఇబ్బందులు ఎలా ఉంటాయో ఊహించు కోవచ్చు. పోలీసు శాఖ సామర్థ్యం, పనితీరు ఆ శాఖలోని క్రింది స్థాయి ఉద్యోగులైన కానిస్టేబుల్లు మరియు హెడ్ కానిస్టేబుల్స్ పైననే ఆధార పడి ఉంటుందనేది నగ్నసత్యం. విధి నిర్వహణలో, ప్రత్యక్షంగా ప్రజలకు అందుబాటులో ఉండేది వారు. ప్రజల నుండి ఎదురయ్యే ప్రతిఘటనలు, ఛీత్కారాలు, విమర్శలు, ప్రమాదాలూ అనుభవించాల్సిందే వీరే. ఎప్పుడు ఏ విధి నిర్వహణ చేయాలో, తెలియని స్థితిలో, ఎక్కడికి వెళ్ళాలో, కనీసం కట్టుకున్న ఇల్లాలు, కుటుంబ సభ్యులకు కూడా చెప్పకుండా వెళ్ళాల్సిన దుస్థితులు అను క్షణం ఎదురవుతూనే ఉంటాయి. ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి, రౌడీలు, గూండాలు, దొంగలు, సాయుధులైన అజ్ఞాతులతో ప్రాణాలకు తెగించి తలపడడం, రాత్రివేళల్లో ప్రజలంతా గాఢ నిద్రలో ఉన్న సమయంలో వీరు కర్తవ్య నిర్వహణలో భాగంగా మేల్కొని ఉండడం, గాలింపు చర్యల పేరిట అంధకారంలో, కీకారణ్యంలో, చెట్టూ, పుట్టా పట్టుకు తిరగడం అనూహ్య ప్రమాదాలకు గురికావడం పోలీసులకు నిత్య కృత్యమే అవుతున్నది. రాత్రి, పగలూ తేడా లేకుండా పడిగాపులు గాస్తూ, శ్రమకోర్చి, ఎండా, వానా, చలికి వెరవక ధర్మ నిష్ఠతో, కార్య దీక్షతో పనిచేసినా, అప్పుడప్పుడూ ఉన్నతాధికారుల ఆగ్రహానికి గురి కాక తప్పని పరిస్థితులు ఎదురవడం బాధాకరం. ఇవన్నింటికి తోడు అధికారుల కనుసన్నలలో మెదులుతూ, వారికి అనుకూలంగా నడుచుకుంటూ స్వంత పనులు గాలికొదిలి, అధికారుల పనులను చేయక తప్పని దుస్థితులు వారికి చర్విత చర్వణాలే అవుతున్నాయి. ఇన్ని ఇబ్బందులను, సవాళ్ళను ఎదుర్కొని, చిత్తశుద్ధితో, కార్యదీక్షా దక్షతతో, అంకిత భావంతో విధులను నిర్వర్తించినా, ప్రశంసలూ, అవార్డులు, పురస్కారాలూ, బహుమానాలూ, ఎక్కువగా అధికారులకే దక్కుతాయనేది నిర్వివాదాంశం. పోలీసు వ్యవస్థలో మార్పు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని కమిషన్లను వేసినా, వాటి సూచనల అమలులో, పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడం శోచనీయం. "సమాజరక్షణే ప్రథమ కర్తవ్యంగా, చట్ట పరిరక్షణే ధ్యేయంగా, ప్రజా రక్షణకై నిరంతరం శ్రమిస్తున్న పోలీసులు "స్వీయ రక్షణే" నేటి పరిస్థితుల్లో కరువు కాగా, త్యాగశీలులైన రక్షక భటులు వివిధ రకాల టార్గెట్లుగా మారుతూ, అనుక్షణం ప్రమాదం అంచున పయనిస్తూ, విధినిర్వహణలో మమేక మవుతున్నారు. ప్రధానంగా "మీ వెంటే మేమున్నాం" అంటూ వారికి అన్ని విధాలా అభయహస్తం అందిస్తూ, "మీ సంక్షేమమే మాకు ముఖ్యం" అనే భరోసా కలిగిస్తూ, పోలీసుల సంపూర్ణ విశ్వాసాన్ని చూరగొనేలా మరిన్ని కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

# శాపమా, పాపమా..?

ప్రతి ఊరిలో ఏదో ఒక గడపలో వృద్ధాప్యంలో తల్లిదండ్రులను పట్టించుకోవడం లేదనే వార్త అతి సాధారణమైంది. చిన్నప్పుడు ఆలనా పాలనా చూసుకునే తల్లిని.. కనీసం గౌరవించక.. రోడ్డుపై వదిలేస్తున్న దృశ్యాలెన్నో చూస్తున్నాం, బిడ్డకు ఆకలి ఎప్పుడవుతుందో తల్లికి తెలుసు.. అలాంటి తల్లికి ఏమాత్రం చెప్పకుండానే... గడప నుంచి మాతృమూర్తిని గెంటేస్తున్న సుపుత్రులు ఎంతో మంది. జీవితంలో బాల్యం, యవ్వనం, వృద్ధాప్యం సహజం. పుట్టి, పెరిగి, బాధ్యతలు మోస్తూ చివరి దశకు చేరుకుంటారు. కుమారులు, కూతుళ్లను పెంచి పోషించి, విద్యా బుద్దులు చెప్పించి ప్రయోజకులను చేసి, ఆస్తి పాస్తులను సమకూర్చి, పెళ్లిళ్లు చేసి ఓ దారి చూపించి చివరి దశలో మనవళ్లు, మనవరాళ్లతో కబుర్లు చెబుతూ ఆడుతూ పాడుతూ గడిపే సమయం ఇది. ఆ వయసులోనూ వారి ఆలోచనలు వారసుల గురించే. వారికి ఏ కష్టం రాకూడదని, జీవితాంతం హాయిగా ఉండాలని పరితపిస్తుంటారు. ఆ దశలో కూడా ఆమె కొడుకులు ఏదేని వక్ర మార్గం అనుసరిస్తుంటే వారిని మంచి దారిలో పెట్టే ప్రయత్నంలో కొన్ని సలహాలు, సూచనలు చేస్తుంటారు. చాలా మందికి వృద్ధాప్య దశలో ఉన్న తల్లిదండ్రుల సలహాలు నచ్చవు. వారిని ఇంట్లో నిరుపయోగంగా ఉన్న ఒక వస్తువులా భావిస్తుంటారు. ఇది వృద్ధులకు శాపం లాంటిది. పిల్లలు తమను పలకరించాలని, తమతో కొంత సమయం గడపాలని వృద్ధులు కోరుకుంటారు. కానీ మారుతున్న కాలం, వేగవంతమైన జీవన విధానం వారిని తెరచాటుకు నెట్టేస్తున్నాయి. వారి త్యాగాలపై నిర్మించుకున్న జీవితాల్లో వారికే చోటు దొరకడం లేదు. ఒక్కపూట అన్నం పెట్టలేక, ఆలనా పాలన చూడలేక కొందరిని రోడ్డు మీద వదిలేస్తుంటే, మరి కొందరు వృద్ధాశ్రమాల్లో వదిలేస్తున్నారు. ఈ నేపథ్యంలో వృద్ధుల పట్ల నిరాదరణ తగ్గించేందుకు, ప్రతి ఒక్కరూ ఆలోచించాలి. ప్రపంచంలోనే ఎక్కువ మంది యువకులున్న నేటి భారత్... 2025 నాటికి 15.8కోట్ల మంది వృద్ధులకు ఆవాసం అవనుందని అంచనా. మరి వారిని చూసుకునేవారెవరు?



గుండెలపైకి ఎత్తుకుని పెంచిన వారి.. గుండెపైనే తంతున్న ఘటనలు రోజుకోకటి చూస్తున్నాం. తల్లిదండ్రులను పట్టించుకోని పిల్లలపై కఠినంగా వ్యవహరిస్తూ... వృద్ధుల పక్షాన ఈ మధ్య కోర్టులు నిలవటం మంచి విషయం. గ్రామాల్లో ఉపాధి కొరత... పెరుగుతున్న పట్టణీకరణ... పడిపోతున్న మానవ సంబంధాలు.. మానవతా విలువల పతనానికి దారితీస్తున్నాయి. వయసైపోయిన వారిలో మగవారికంటే ఆడవారే ఎక్కువ నిర్లక్ష్యానికి గురవుతున్నారట. వయసుమళ్లిన ఆడవారు మానసికంగా కుంగిపోతున్నారే తప్ప.. సమస్య చెప్పుకోలేరు. ఇదే వాస్తవం. ధైర్యం చేసి చెప్పినా వినేవారు ఎవరు..? ముసలివారి కోసం ప్రత్యేక ప్రభుత్వ పథకాలు, చట్టాలున్నట్లు ఎవరికి తెలుసు..? మనుషుల మనసుల్లో వస్తున్న మార్పులతో వృద్ధాశ్రమాలు పుట్టుకొస్తున్నాయి. ఈ ఆశ్రమాల్లో వసతు లున్నాయేమో.. తప్ప మానసిక ఆనందం లేదు. నేటి బాలలే.. రేపటి పౌరులు. మరి నేటి పౌరులే రేపటి వృద్ధులు కదా..! ఈ చిన్న విషయం మరిచిపోయి ఎందుకు తల్లిదండ్రులను పట్టించుకోవట్లేదు. రేపటి రోజున.. మనమూ వృద్ధులమే. మన భాష.. యాస.. అన్నీ నేర్చుకున్నవి తల్లి నుంచే. 'ఢిల్లీకి రాజైనా తల్లికి కొడుకే' అని గట్టిగా చెప్పే మన దేశంలో వృద్ధాప్యంలోకి వెళ్లిన తల్లిని ఎందుకలా దూరంగా ఉంచుతున్నాం. ఆలోచన తీరులో ఎందుకీ మార్పుఇప్పటి వాళ్లకు వృద్ధులను విహార యాత్రలకు తీసుకెళ్లాలంటే మహా చిరాకు. వారిపై ప్రభుత్వం నిషేధం విధించినట్లు చేస్తున్నారు పిల్లలు. కాస్త వారిని బయటకు తీసుకెళ్తేనేగా ప్రశాంతత. చిన్నప్పుడు మీరు ఏడుస్తుంటే.. మీ సంతోషం కోసం ఎన్ని మైళ్లు ఎత్తుకుని తీసుకెళ్లారో ఒక్కసారి గుర్తు చేసుకోండి.??

**సేనాధిపత్యం రమేష్**

# ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టికి సారించండి

## డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య






**డోన్, అక్టోబర్ 22 (ఆంధ్ర పత్రిక):** ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టిని సారించాలని ,సమస్యల పరిష్కారమే టిడిపి ప్రభుత్వ ధ్యేయమని మాజీ కేంద్రమంత్రి, డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు. నంద్యాల జిల్లా డోన్ పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మంగళవారం వివిధ శాఖలకు చెందిన అధికారుల సమక్షంలో గ్రీవెన్స్ కార్యక్రమం చేపట్టారు. డోన్ నియోజకవర్గం లోని డోను ప్యాపిలి మండలాలకు చెందిన పలువురు తాము ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఎమ్మెల్యే కోట్లకు విన్నవించారు. విద్యుత్, హౌసింగ్ సమస్యలపై పలువురు ఫిర్యాదు చేశారు. మండలంలోని మల్యాల గ్రామానికి చెందిన ఓ మహిళ తమ పొలంలో ఇతరులు దౌర్జన్యంగా ప్రవేశించి ఆక్రమిస్తున్నారని తమకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే కు ఫిర్యాదు చేశారు. అదేవిధంగా పట్టణ సమీపంలోని ఫ్యాక్టరీ లకు విద్యుత్ సౌకర్యం సక్రమంగా లేక ఇబ్బందులు పడుతున్నామని పారిశ్రామికవేత్తలు ఫిర్యాదు చేశారు. అంతేగాక పక్కా గృహాలకు బిల్లులు చెల్లించాలని గత ప్రభుత్వంలో కొంతవరకే చెల్లించి నిలిపివేశారని మిగతా బిల్లులను మంజూరు చేయాలని లబ్ధిదారులు కోరారు. అదేవిధంగా మండలంలోని ఉడుములపాడు గ్రామంలో తమ పొలాన్ని వైసిపి నాయకులు తప్పుడు పత్రాలతో రిజిస్టర్ చేసుకుని దౌర్జన్యానికి పాల్పడేందుకు కుట్రలు చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. తమకు న్యాయం చేసే ఆదుకోవాలని కోరారు. డోన్ పట్టణంలో పలువురు త్రాగునీరు, పారిశుద్ధ్యం, పలు అంశాలపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు నియోజకవర్గ కేంద్రాల్లో ప్రజల నుంచి సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు గ్రీవెన్స్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులపై అధికారులు విచారణ జరిపి త్వరితగతిన పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే కోట్ల పిలుపునిచ్చారు . ప్రజల సంక్షేమం కోసమే చంద్రబాబు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎప్పుడు ఏ సమస్య వచ్చినా నేరుగా తమకు ఫిర్యాదు చేయవచ్చుని, ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డోన్ తహసిల్దార్ నాగమణి, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కోట్రికే హరికిషన్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కేశన్న గౌడ్, ఎంపీడీవో వెంకట్రామ్ రెడ్డి, డోన్ పట్టణ సిఐ ఇంతియాజ్ భాష, పంచాయతీరాజ్ ఏఈ నారాయణ, ట్రాన్స్కో ఏఈ నాగేశ్వర్ రెడ్డి, ఏపీవో సుకూర్ తోపాటు ఆర్డబ్ల్యూఎస్, ఆర్ అండ్ బి, మెడికల్ అండ్ హెల్త్ శాఖలకు చెందిన అధికారులు, దేశం నాయకులు మర్రి రమణ, ఓబులాపురం శేషిరెడ్డి ,టి ఈ కేశవయ్యగౌడ్, వలసల రామకృష్ణ, ఆంజనేయ గౌడ్, ఎస్టి అరుణ్, భాస్కర్ నాయుడు, విజయ భట్టు తదితరులు పాల్గొన్నారు

## ఇచ్చిన హామీలు విస్మరించిన

# కూటమి ప్రభుత్వం...!

### ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



**వేంపల్లి, అక్టోబరు 22 (ఆంధ్రపత్రిక) :** ఆంధ్రప్రదేశ్ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని వెంటనే అమలు చేయాలని రాజ్యసభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్.తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పై డిమాండ్ తో మంగళవారం వేంపల్లి ఆర్టీసీ బస్టాండ్ వద్ద కాంగ్రెస్ నాయకులు పోస్ట్ కార్డు ఉద్యమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికల్లో టిడిపి,బిజెపి,జనసేన కూటమి మహిళల ఓట్లతో అధికారంలోకి వచ్చిందన్నారు. మహిళల ఓట్ల కోసం కూటమి 3 హామీలిచ్చిందన్నారు. 1అవి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 2.ప్రతి ఇంటికీ ఏడాదికి ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్ల సరఫరా. 3.మహా లక్ష్మి పథకం క్రింద 19- 59 సంవత్సరాల మధ్య వయసు వున్న ప్రతి మహిళలు నెలకు రూ 1500 ఆర్థిక సాయం.పై హామీలను మహిళలు నమ్మారు.మూకుమ్మడిగా ఓట్లు వేశారు కూటమి అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చి 4నెలల 10 రోజులయింది.ఇచ్చిన హామీలను మరిచిపోయింది ఏ ఒక్క హామీ అమలు కావడం లేదు.ఏరు దాటినంత వరకు ఓడ మల్లన్న, దాటినాక బోడి మల్లన్న అన్నట్లు ప్రవర్తిస్తోంది.కూటమి ప్రభుత్వాన్ని కుంభకర్ణుని నిద్ర నుండి లేపాలని,ఇచ్చిన హామీలను గుర్తు చేయాలన్న ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తులసిరెడ్డి చెప్పారు.ఇక ఏ మాత్రం ఆలస్యం చేయకుండా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీని,మిగతా హామీలను వెంటనే అమలు చేయాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పులివెందుల అసెంబ్లీ సమన్వయ కర్త ధ్రువకుమార్ రెడ్డి,డాక్టర్ సుబ్రమణ్యం, రామకృష్ణ, అమరనాథ్ రెడ్డి మాబు ఉత్తన్న,శ్యామలమ్మ,నాగరత్న, బాలం సుబ్బరాయుడు,వేమా రాజా,ఆరుసెర్ల సుబ్బరాయుడు,వెంకటేష్, మహబూబ్ బాషా, వేమయ్య, నాగరాజు రమణ మదార్,వినయ్,రవి, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

### డోన్ పట్టణ సీఐ ఇంతియాజ్ భాష



**డోన్ అక్టోబరు 22 (ఆంధ్రపత్రిక) :** ట్రాఫిక్ నిబంధనను ఉల్లంఘించి వాహనాలను నడిపితే కఠిన చర్యలు తప్పవని డోన్ పట్టణ సీఐ ఇంతియాజ్ భాష హెచ్చరించారు. పట్టణ సమీపంలోని 44 నెంబర్ జాతీయ రహదారి పక్కన ఉన్న హ్యాంగ్ అవుట్ హోటల్ సమీపంలో వాహనదారులకు ట్రాఫిక్ నియమ నిబంధనల గురించి వివరించారు. వాహనం నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి కూలంబుషంగా వివరించారు. వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనం నడుపుతూ ఫోన్లో మాట్లాడవద్దని మద్యం సేవించి వాహనం నడప రాదని సూచించారు. నియమాలు పాటించకపోతే ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందని తెలిపారు. నిబంధనలను పాటించి తమకు సహకరించాలని పట్టణ సిఐ ఇంతియాజ్ భాష తెలిపారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

### ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్



**ఎమ్మిగనూరు, అక్టోబరు 22 (ఆంధ్రపత్రిక) :** ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని దుకాణా యాజమాన్యం నిబంధనలు ఉల్లంఘిస్తే తప్పవు చర్యలు అని కర్నూలు ఎక్సైజ్ డిప్యూటి కమీషనర్ శ్రీదేవి. అసిస్టెంట్ కమిషనర్ హనుమంతురావు లు పేర్కొన్నారు. మంగళవారం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ నందు కర్నూలు ఎక్సైజ్ అధికారులు డిప్యూటీ కమిషనర్. అసిస్టెంట్ కమిషనర్ తనిఖీలు నిర్వహించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని 15 మద్యం దుకాణాలకు ఆన్లైన్ ద్వారా ధరఖాస్తు దారులు డిప్ ద్వారా దక్కించుకున్న మద్యం దుకాణాలు ప్రారంభించారు. 15 దుకాణాల్లో ఎలాంటి ఇబ్బందులు లేవు. కర్నూలు డిపో ద్వారా మద్యం స్టాక్ ను అందించారు. దుకాణ దారులు బెల్టు షాపులకు ప్రోత్సాహిస్తే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పట్టణ గ్రామాల్లో బెల్టుషాపుల పై ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేక నిఘా బృందాలు ఏర్పాటు చేసి కట్టడి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ రమేష్ రెడ్డి. ఎక్సైజ్ ఎస్ఐ ఇస్మాయిల్ పాల్గొన్నారు

## బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి శంకరన్ విశేష కృషి



**బద్వేలు అక్టోబరు 22 (ఆంధ్రపత్రిక) :** అంబేద్కర్ వాది ఆదర్శ సివిల్ సర్వెంట్ బడుగు బలహీన వర్గాల అభ్యున్నత కోసం నిరంతరం శ్రమించిన వ్యక్తి ఎస్ ఆర్ శంకరన్ అని బద్వేలు ఆర్డీవో చంద్రమోహన్ అన్నారు. మంగళవారం స్థానిక ఆర్డిఓ కార్యాలయంలో దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఎస్సార్ శంకరన్ 90వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను వారు కొనియాడారు శంకరన్ ఐఏఎస్ అధికారిగా ఉండి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడిన వ్యక్తిని వారికోసం ఆయన జీవితాన్ని అంకితం చేశారు అన్నారు. ఈ కార్యక్రమంలో పూలే అంబేద్కర్ రాజ్యాధికారి సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి ముండ్లపాటి పిచ్చయ్య, పడిగ వెంకటరమణ, సిపిఐ సీనియర్ నాయకులు ఆకా చంద్రశేఖర్, బత్తలకురి కేశవయ్య, ఓ ఎస్ వి ప్రసాద్, ఆర్డీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

## టీటీడీ "లగేజ్ కార్మికులకు" న్యాయం చేయండి : బిజెపి నేత నవీన్ కుమార్ రెడ్డి..

**తిరుపతి అక్టోబరు 22 (ఆంధ్రపత్రిక) :** టీటీడీ ఈవో శ్రీ శ్యామల రావు ఐఎఎస్‌ని మంగళవారం టీటీడీ పరిపాలనా భవనం లో కార్మికులతో కలసి వినతి పత్రం సమర్పించిన బిజెపి నేత నవీన్ కుమార్ రెడ్డి... తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలను తమ పరివారంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా,భక్తులకు అసౌకర్యం కలగకుండా బ్రహ్మాండంగా విజయవంతం చేసిన ఈఓ శ్యామల రావుకి శ్రీవారి భక్తుల తరపున నవీన్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. తిరుమల,తిరుపతి లోని స్థానికులకు ప్రతి నెల మొదటి మంగళవారం ఆధార్ కార్డు ఆధారంగా తిరుమల శ్రీవారి దర్శన భాగ్యాన్ని కల్పించండి.. తిరుమల శ్రీవారి దర్శనానికి నడిచి వెళ్లే భక్తుల లగేజీని అలిపిరి శ్రీవారి మెట్టు మార్గం ద్వారా తిరుమలకు భద్రంగా చేరుస్తున్న సుమారు 350 మంది కార్మికులకు గత 15 సంవత్సరాలుగా చాలీ చాలని జీతాలు కేవలం 10,000 మాత్రమే చెల్లిస్తున్నారని వారిని "శ్రీ లక్ష్మీ శ్రీనివాస మెన్ పవర్ కార్పొరేషన్" లో విలీనం చేసి జీతాలు పెంచాలన్నారు! తిరుమల శ్రీవారి శేషాచలం కొండల నుంచి వర్షాకాలంలో జాలువారే వర్షపు నీరు కపిలతీర్థం, మాల్వాడిగుండం ద్వారా వృధాగా పోతున్నాయని ఆ నీటిని నిల్వ ఉంచేలా "బాలాజీ రిజర్వాయర్" ను లేక "కపిలేశ్వర రిజర్వాయర్" ను నిర్మించాలన్నారు.. తిరుమల ఆలయంలో గత ప్రభుత్వంలో రద్దీ లేకపోయినా మహా లఘు, లఘు దర్శనాల పేరుతో సామాన్య భక్తులను జయ విజయుల నుంచే పంపించేస్తున్నారని ప్రతి భక్తున్ని



గర్భాలయంలోకి వెళ్లి స్వామివారిని దర్శించుకునేలా అనుమతించాలన్నారు! తిరుమల తిరుపతి లోని టిటిడి వసతి గదుల కేటాయింపులో డిజిటల్, ఫోన్ పే, గూగుల్ పేమెంట్లు మాత్రమే అనుమతిస్తున్నారని అలా కాకుండా "క్యాష్ చెల్లింపులను" కూడా అనుమతించాలని కోరారు! తిరుమల కొండపై ఉన్న మఠాలలో అద్దె గదులు, శుభకార్యాల ధరల నియంత్రణకు చర్యలు చేపట్టి ధరల పట్టికను ప్రతి మఠం ముందు display చేసేలా చర్యలు చేపట్టాలన్నారు! శ్రీవారి సన్నిధిలో గత సంవత్సరం జరిగిన "ఫారిన్ కరెన్సీ"కేసును పునః సమీక్షించాలన్నారు! శ్రీవారి నడకదారి భక్తుల



భద్రతలో విషయంలో అలిపిరి శ్రీవారి మెట్టు మార్గంలో వన్య మృగాల బారిన పడకుండా అక్కడక్కడ "అండర్ పాస్" (వన్య మృగాలు రాకపోకలకు ఆటంకం కలగకుండా) ఏర్పాటు చేయాలన్నారు. శ్రీవాణి ట్రస్ట్ టిక్కెట్ 10,500 పై ఇద్దరిని అనుమతించాలని కోరారు .నవీన్ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన ఈవో శ్రీ శ్యామల రావు గారు ప్రధాన అంశాలకు మొదటి ప్రాధాన్యతనిచ్చి వెంటనే చర్యలు చేపడతామని హామీ ఇవ్వడం శుభ పరిణామం అని ఈవో గారికి నవీన్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## గుక్కెడు మంచినీరు ఇవ్వండి మహాప్రభు



**ఖాజీపేట అక్టోబరు 22 (ఆంధ్రపత్రిక) :** మండల కేంద్రమైన ఖాజీపేటలోని పుల్లూరు పంచాయతీ పరిధిలోని పుల్లూరు మాలవాడలో గత మూడు రోజుల నుండి కుళాయిలకు త్రాగునీరు రాకపోవడంతో గ్రామంలోని ప్రజలు చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని వారు ఆవేదన వ్యక్తపరిచారు ఈ సందర్భంగా పుల్లూరు గ్రామ ప్రజలు మాట్లాడుతూ అధికారులకు మరియు పాలకులకు త్రాగునీరు సమస్యను పలుమార్లు వారికి విన్నవించుకున్న ఫలితం శూన్యమని గ్రామంలోని పలువురు ప్రజలు వాపోతున్నారు కావున ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పుల్లూరు మాలవాడలోని తాగునీరు సమస్యను తక్షణమే పరిష్కరించి గ్రామ ప్రజలకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు



## ఇంటర్ విద్యార్థి దస్తగిరమ్మ హత్యకు కారణమైన

# విగ్నేష్ ను కఠినంగా శిక్షించాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర డిమాండ్

**బద్వేలు అక్టోబర్ 22 (ఆంధ్రపత్రిక):** బాధిత దస్తగిరమ్మ కుటుంబానికి 50 లక్షలు ఎక్స్గ్రేషియా ప్రభుత్వం ప్రకటించాలి, ఇంట్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి-సిపిఐ డిమాండ్ మానవ మృగం విగ్నేష్ కారణంగా చనిపోయిన దస్తగిరమ్మ కుటుంబాన్ని పరామర్శించిన సిపిఐ ప్రతినిధి బృందం రాష్ట్రంలో సంచలనం రేగిన ఇంటర్ విద్యార్థి దస్తగిరమ్మ కుటుంబాన్ని మంగళవారం సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర నేతృత్వంలో స్థానిక రామాంజనేయనగర్ దస్తగిరిమ్మ ఇంటి దగ్గరకు వెళ్లి తల్లిదండ్రులను ఓదార్చి వారికి అండగా నిలుస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్య సమాజం దిగ్భ్రాంతి చెందే విధంగా సంఘటన జరిగిందని విగ్నేష్ అనే అంతకుడు పక్కా ప్రణాళికతోనే ఈ హత్య చేశాడని పోలీస్ విచారణలో ఆధారాలతో సహా బయట పడ్డాయని ఇలాంటి వారికి కఠినమైన శిక్షలు పడేలా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని బాధిత దస్తగిరిమ్మ కుటుంబానికి న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి వారు డిమాండ్ చేశారు. రోజువారి కూలి పని చేసుకునే కుటుంబంలో పుట్టినటువంటి దస్తగిరిమ్మ జీవితం పైన ఎన్నో ఆశలు పెట్టుకుని హై స్కూల్ విద్యలోనే పదో తరగతి



లో 556 మార్కులు సాధించి భవిష్యత్తులో ఉన్నతమైన చదువులు చదవాలని మంచి ఉద్యోగం సంపాదించాలని కుటుంబానికి తోడుగా నిలవాలని ఎన్నో ఆశలతో ముందుకు పోతున్నటువంటి దస్తగిరమ్మను అతి కిరాతకంగా హత్య చేసిన విగ్నేష్ గంజాయి గుట్కా మత్తు పదార్థాలు అలవాటు పడి గతంలో కూడా ఎంతో మంది జీవితాలను నాశనం చేసి ఎంతోమంది అమ్మాయిలతో చలగాటం ఆడింటాడని రాష్ట్ర ప్రభుత్వం లోతైన విచారణ చేయించాలని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి ఘటనలు జరిగిన వెంటనే స్పందించడం ఆ తరువాత పట్టించుకోకుండా పోవడం పరిపాటిగా మారుతుందని ఇలాంటి ఘటనలు పురావతం కాకుండా ప్రభుత్వం ఇలాంటి అంతకులపై కఠినమైన శిక్షలు పడేలా చర్యలు తీసుకొని బాధిత దస్తగిరమ్మ కుటుంబానికి న్యాయం చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, పట్టణ కార్యదర్శి బాలు ఏరియా కార్యవర్గ సభ్యులు పి.వి.రమణ, పడిగే వెంకటరమణ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు శివశంకర్, ఏ ఐ వై ఎఫ్ ఏరియా నాయకులు బండి అనిల్, పట్టణ అధ్యక్షులు నవీన్ రాయల్ మహిళా నాయకురాలు నవనీతమ్మ, ఓబులమ్మ లక్ష్మమ్మ సిపిఐ నాయకులు వెంకటయ్య రమణయ్య పొంగురు నాగరాజు ఓబులేష్, ఓబుళపతి మోహన్ రెడ్డి నరసయ్య కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# రైతులకు వరం పొలం పిలుస్తుంది కార్యక్రమం





**దేవనకొండ అక్టోబర్ 22 (ఆంధ్ర పత్రిక):** దేవనకొండ మండల పరిధిలోని నేలతలమఱ్రి మరియు నల్ల చెలిమిల గ్రామాల నందు మండల వ్యవసాయ అధికారి సిహెచ్ సురేష్ బాబు ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏరువాక కేంద్రం ఏ డి ఏ గిరీష్, సైంటిస్ట్ రవి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొలం పిలుస్తుంది అనే కార్యక్రమం రైతులు వేసుకున్న పంటలకు అవగాహన కల్పించుటకు మంచి బహుత్తరమైనటువంటి కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారులు,శాస్త్రవేత్తలు వారి సూచన సలహాలు పాటిస్తే తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చని టిడిపి మండల కన్వీనర్ విజయభాస్కర గౌడ్ పేర్కొన్నారు.

వ్యవసాయ అధికారులతో నేలతలమారి నల్లచెల్లెమల గ్రామంలో మిరప,పత్తి పంట పరిశీలన అనంతరం ఏరువాక కేంద్రం నుండి ఏ డి ఏ గిరీష్ మాట్లాడుతూ మిరప పంటలో ఎకరాకి జిగురు అట్టలు 10 చొప్పున పెట్టుకోవడం వలన రసం పిల్చు పురుగులు దోమలు ఈ అట్టలకు ఆకర్షణ గురి అయ్యి జిగురు అట్టకి అతుక్కొని చనిపోతాయి.

కాబట్టి ఈ విధంగా పురుగును ఉధృతిని రసాయనక ఎరువులను వాడకం తగ్గుతుంది.అలాగే వేప నూనె 2.5 ml వాటికి కలుపుకొని మరియు తెగులకు M45 2.0 ml వాటర్ కలుపుకొని స్ప్రే చేయవలెను. అలా ఈ కార్యక్రమంలో తలమారి సర్పంచ్ నాగరాజు ఏఈఓ వి రంగన్న వి ఏ ఏ సురేంద్ర ఎంపీఇఓ వినయ్ మరియు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని వీర్ అగ్నిపత్ గురించి విద్యార్థులలో అవగాహన సదస్సు

**బద్వేలు అక్టోబర్ 22 (ఆంధ్ర పత్రిక):** శ్రీరాచపూడి నాగభూషణం డిగ్రీ అండ్ పీజీ కళాశాల వారి ఆధ్వర్యంలో ఎస్ ఆర్ ఎన్ బి కళ్యాణమండపంలో అగ్నిపత్,అగ్నివీర్ గురించి విద్యార్థులలో అవగాహన కల్పించడానికి సిపిఆర్ఎల్ సుందీప్ సురేందర్ విచ్చేసి ఎన్.సి. %ూ%సి ఆర్మీ నావి ఎయిర్ ఫోర్స్ విద్యార్థులకు వివరించడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులకు నాలుగు సంవత్సరాల పాటు ఇండియన్ ఆర్మీలో ఉద్యోగం కల్పిస్తారు ఆ తర్వాత వారికి సేవ నిధి ప్యాకేజ్ అందిస్తారు.ఈ పథకంలో ఉద్యోగం పొందిన వారిని అగ్నివీర్ అని పిలుస్తారు ఏజీపథ్ పథకంలో, దేశంలోని 17 మరియు అర్ధ సంవత్సరాల నుండి 21 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న యువత, ఆ ప్రమాణాలను తరువాత 23 సంవత్సరాల వయోపరిమితి వరకు పొడిగించారు. ఈ పథకం కింద రిక్రూట్ అయిన యువతను "అగ్నివీర్స్"గా పేర్కొంటారుఅర్హతలను బట్టి ఆర్మీ, వైమానిక దళం, నేవీలో పని చేయవచ్చు.మొదటి ఏడాది నెలకు 30 వేల రూపాయల జీతం. రెండో ఏడాది నెలకు 33 వేల రూపాయల జీతం. మూడో ఏడాదిలో ప్రతి నెలా 36500 రూపాయల జీతం. నాలుగో ఏడాది నెలకు 40 వేలు జీతం. జీవితంలో నుంచి ప్రతినెలా కొంత మొత్తాన్ని తీసుకుని కార్పస్ ఫండ్‌లో జమ చేస్తారు. అలా నాలుగేళ్లలో మొత్తం 5లక్షల రెండు వేల రూపాయలు కార్పస్ ఫండ్‌లో జమ అవుతాయి. దీనికి మరో 5 లక్షల 2 వేల రూపాయలు అదనంగా కేంద్రం జమ చేస్తుంది. ఈ మొత్తానికి వడ్డీ కలుపుకుని నాలుగేళ్ల తర్వాత 11.71 వేల రూపాయలు చెల్లిస్తారు. ఈ మొత్తంపై ఆదాయపు పన్ను మినహా యింపు ఉంటుంది.సైన్యంలో ఉండగా ఎలా చనిపోయినా 48 లక్షల జీవిత బీమా ఉంటుంది. విధి నిర్వహణలో చనిపోతే 44 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా అదనంగా చెల్లిస్తారు. సైన్యంలో ఉండగా శారీరక వైకల్యం సంభవిస్తే పరిహారం అందిస్తారు. వైకల్యం 100 శాతం ఉంటే 44 లక్షలు, 75 శాతమైతే 25 లక్షలు, 50 శాతమైతే 15 లక్షల రూపాయల పరిహారం ఇస్తారు. నాలుగేళ్ల తర్వాత పనితీరును సమీక్షిస్తారు. మొత్తం అగ్నివీరుల్లో 25 శాతం మందిని రిటెయిన్ చేస్తారు. వీళ్లు సైన్యంలో 15



సంవత్సరాల పాటు నాన్ ఆఫీసర్ హోదాలో పనిచేయవచ్చు అగ్నిపత్ భారతి ప్రోగ్రామ్ అనేది భారతీయ పౌరుల కోసం ఆర్మీ రిక్రూట్‌మెంట్ ప్రోగ్రామ్.ఈ పథకం ఆర్మీ, నేవీ మరియు ఎయిర్‌ఫోర్స్ కోసం సిబ్బందిని నియమించడానికి ఉద్దేశించబడింది.ఈ ప్రణాళికను భారత ప్రభుత్వం త్వరలో ప్రవేశపెట్టనుంది. భారతీయ సాయుధ సేవల్లో "టూర్ ఆఫ్ డ్యూటీ" అనే పదం ఇటీవల చాలా శ్రద్ధ పొందింది. దానికి ఊతం ఇవ్వడానికి, భారత ప్రభుత్వం ఇప్పుడు అగ్నిపథ్ రిక్రూట్‌మెంట్ ప్రోగ్రామ్‌ను ప్రారంభించింది. ఇది భారతీయ సాయుధ సేవల్లో చేరాలనుకునే ఎవరైనా ఈ కొత్త ప్రవేశ ద్వారం & అవకాశం ద్వారా చేరడానికి అనుమతిస్తుంది.అది ఇండియన్ ఆర్మీ అయినా, ఇండియన్ నేవీ అయినా, ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అయినా. అగ్నిపత్ మిలిటరీ భారతి కార్యక్రమం నిజానికి భారతీయ పౌరులందరికీ తెరిచి ఉన్న జాతీయ ప్రభుత్వ కార్యక్రమం. ఈ నియామక ప్రక్రియ కోసం ఎంపిక చేయబడిన వారిని "అగ్నివీర్స్"గా సూచిస్తారు.

## 23న జిల్లా పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశం

**కడప, అక్టోబర్ 22 (ఆంధ్ర పత్రిక):** ఈ నెల 23 వ తేదీ (బుధవారం/ రేపు) ఉదయము 10.00 గంటలకు జిల్లా ప్రజా పరిషత్తు సమావేశ మందిరము, కడప నందు గౌరవ అధ్యక్షులు, జిల్లా ప్రజా పరిషత్ కడప, ఉమ్మడి వై.యస్.ఆర్. జిల్లా, జిల్లా పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశము జరుగునని కార్య నిర్వహణ అధికారి, జిల్లా ప్రజా పరిషత్, కడప, వై.యస్.ఆర్.జిల్లా ఓబులమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున వై.యస్.ఆర్. & అన్నమయ్య జిల్లా)ల అధికారులు అందరూ తప్పక 23.10.2024వ తేదిన ఉదయము 10.00 గంటలకు జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరము, కడప నందు జరుగు సాధారణ సర్వ సభ్య సమావేశమునకు హాజరు కావలసినదిగా పత్రికా ముఖముగా కోరడమైనదని వారు ఆ ప్రకటనలో తెలిపారు.

## టీడీపీ కార్యకర్త హత్య బాధాకరం

### గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్



**గూడూరు అక్టోబర్ 22 (ఆంధ్ర పత్రిక):** చిల్లకూరు మండలం , నాంచారం పేట గ్రామంలో టిడిపి కార్యకర్త హరిప్రసాద్ పై దాడి చేసి హత్య చేసిన సంఘటన చోటు చేసుకుంది . చిల్లకూరు మండలం ముత్యాలపాడు పంచాయతీ పరిధిలోని నాంచారం పేట గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్త హరిప్రసాద్ రాజకీయ హత్యకు గురైన సంఘటనను గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ తీవ్రంగా ఖండించారు .గూడూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ గూడూరు నియోజక వర్గంలో రాజకీయ హత్య జరగడం బాధాకరం అని తెలిపారు. గ్రామంలో పెత్తందారుల కోసం దళితులు ఒకరిపై ఒకరు కక్ష్య పెంచుకొని హత్యకు పాల్పడడం దారుణమని ఆందోళన వ్యక్తం చేశారు . పోలీస్ అధికారులు పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపి ఈ హత్యలో పాల్గొన్న వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు . హత్యకు గురైన హరిప్రసాద్‌కు హత్యకు పాల్పడిన వారికి ఎటువంటి వ్యక్తిగత తగాదాలు లేకపోయినా కేవలం పెత్తందారుల రాజకీయాల కోసం దళితులు బలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పులిమి శ్రీనివాసులు , నెలబల్లి భాస్కర్ రెడ్డి , వాటంబే డు శివ కుమార్ , తదితరులు పాల్గొన్నారు.అనంతరం గూడూరు పట్టణంలోని గూడూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో మంగళవారం తెల్లవారుజామున నాంచారం పేట గ్రామంలో దాడికి గురై చికిత్స పొందుతున్న వారిని గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ కలిసి పరామర్శించారు దాడి జరిగిన విధానాన్ని దాడికి గురైన వారి నుండి అడిగి వివరాలు తెలుసుకున్నారు . ఈ సందర్భంగా గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ హత్యకు గురైన హరి ప్రసాద్ కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఈ హత్యకు పాల్పడిన వారిని చట్టప్రకారం శిక్షించే విధంగా పోలీస్ అధికారులపై ఒత్తిడి తీసుకొస్తామని తెలిపారు .ఈయన వెంట టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వే అభ్యంతరాలుపై గ్రామ సభ



**గూడూరు అక్టోబర్ 22 (ఆంధ్ర పత్రిక):** గూడూరు మండల పరిధిలోని కొమ్మానేటూరు గ్రామం లో రీ – సర్వే పూర్తి అయిన గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ ప్రసాద్ మాట్లాడుతూ రీ సర్వే లోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. రీ సర్వే లో విస్తీర్ణం తేడాలు పేరు కరెక్షన్స్ , హద్దులు వంటి సమస్యల పై అర్జీలను గ్రామస్థుల నుండి స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే సుబ్బా రాయుడు మండల సర్వేయర్ విశ్వనాధం , గ్రామ సర్వేయర్ ప్రశాంత్ , తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ కార్డు అప్డేట్ చేయించుకోండి

### ఎంపీడీవో లీలా మాధవి



**చౌడేపల్లి, అక్టోబర్ 22 (ఆంధ్ర పత్రిక):** ఆధార్ కార్డులో అప్డేట్ చేయించుకోవాలని ఎంపీడీవో లీలా మాధురి అన్నారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ ఆధార్ కార్డులో ఏవైనా సవరణలు ఉంటే ఈ నెల 22 నుంచి 25 వరకు అప్డేట్ చేయించుకోవచ్చు అన్నారు. పేర్లు అడ్రస్సు వంటి సవరణలు సరి దిద్దుకోనే వీలును ప్రభుత్వం కల్పించిందన్నారు. ముఖ్యంగా ఆధార్ కార్డు లేని గిరిజనులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జనన ధ్రువీకరణ పత్రం లేకుంటే సంబంధిత అధికారుల ద్వారా గిరిజనులకు ప్రత్యేకంగా ఆధార్ కార్డులు అందిస్తామన్నారు. విద్యార్థులు, బాలాదార్, కలిగిన వారు ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో ఈవో ఆర్ డి కృష్ణవేణి, హాజరయ్యారు.

# టిడిపి సభ్యత్వం ప్రజలకు ఉపయోగకరం



**హిందూపురం, అక్టోబర్ 22 (ఆంధ్ర పత్రిక) :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు ఎంతోదృఢ సంకల్పంతో అమలు పరుస్తున్న టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రజలకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని సభ్యత్వం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని టిడిపి నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాలులో మంగళవారం టిడిపి సభ్యత్వం కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిడిపి సభ్యత్వ ఇన్చార్జులు, నియోజకవర్గం టిడిపి బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జిలు, అనుబంధ సంఘాల సభ్యులు, టిడిపి కన్వీనర్లు, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.తొలుత స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో టిడిపి నాయకులు మాట్లాడుతూ పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ ఎన్టీ రామారావు ఆశయానికి అనుగుణంగా సీఎం నారాచంద్రబాబు నాయుడు ఆదేశాలమేరకు ప్రత్యేకంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సూచన మేరకు నియోజకవర్గంలో విరివిగా సభ్యత్వ కార్యక్రమం నిర్వహించాలని కోరారు.సాధారణ సభ్యత్వం తీసుకున్నవారు ప్రమాదంలో వికలాంగులైన, ప్రమాదంలో మృతి చెందిన, సాధారణంగా మృతి చెందిన ఆ కుటుంబానికి టిడిపి అండగా నిలిచి ఆర్థికంగా సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. ఇందులో ప్రధానంగా సభ్యత్వం తీసుకున్న వారు ప్రమాదవశాత్తు మృతి చెందితే రూ.5 లక్షలు, సాధారణంగా మృతి చెందితే రూ. 2లక్షల రూపాయలు బాధిత కుటుంబానికి అందజేయడం జరుగుతుందన్నారు. నిర్దేశించిన సమయానికి నియోజకవర్గ వ్యాప్తంగా సభ్యత్వ కార్యక్రమం పూర్తి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా టీడీపీ అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప, పట్టణ అధ్యక్షులు రమేష్, మాజీ మునిసిపల్ చైర్మన్ అనిల్ కుమార్, బాచి తదితరులు పాల్గొన్నారు.



## పురం మునిసిపల్ చైర్మన్ ఎన్నిక జరిపించండి



**హిందూపురం, అక్టోబరు 22 (ఆంధ్రపత్రిక) :** హిందూపురం మున్సిపల్ చైర్ పర్సన్ పదవికి రాజీనామా చేసి మూడు నెలలు గడుస్తోందని మూడు నెలలుగా కనీసం కౌన్సిల్ సమావేశం నిర్వహించడం లేదని దీంతో హిందూపురం అభివృద్ధి కుంటుపడుతోందని వెంటనే ఎన్నిక నిర్వహించాలని వైకాపా జిల్లా అధ్యక్షురాలు ఉషా చరణ్, హిందూపురం వైకాపా సమన్వయకర్త దీపిక, వైకాపా కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్ ను కోరారు. మంగళవారం జిల్లా కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఎక్కువ కాలం చైర్పర్సన్ ఎన్నిక జరపకపోవడం ప్రజాస్వామ్య నిబంధనలకు విరుద్ధమని వివరించారు. వెంటనే ఎన్నికలు జరిపించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

## ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం

### డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి



**డోన్, అక్టోబర్ 22 (ఆంధ్ర పత్రిక):** డోన్ ప్రాంత ప్రజలకు మెరుగైన సౌకర్యాలను కల్పించడమే తమ ధ్యేయమని మాజీ కేంద్రమంత్రి, డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు. నంద్యాల జిల్లా డోన్ పట్టణం లోని ఆర్టీసీ బస్టాండ్ లో నూతన బస్సులను ఎమ్మెల్యే కోట్ల జెండా ఊపి ప్రారంభించారు.

## పురం ఏపీఎస్ఆర్టీసీ డిపోలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి

### -ఎన్ఎంయు, డిపో కమిటీ



**హిందూపురం, అక్టోబర్ 22 (ఆంధ్ర పత్రిక):** హిందూపురం ఏ.పీ.ఎస్.ఆర్టీసీ డిపో నందు చాలాకాలంగా కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల మీద మంగళవారం నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్, డిపో కమిటీ ఆధ్వర్యంలో డిపో మేనేజర్ శ్రీకాంత్ కి వినతి పత్రం అందజేశారు. ఇందులో ప్రధానంగా ఏక పక్షంగా తీసివేసిన బెంగళూరు సర్వీసులు, పావగడ, నంద్యాల, చెక్పోస్ట్ ,కడప,బళ్ళారి సర్వీసులను తిరిగి పునరుద్ధరించాలని, డిపోలో ఉన్న అన్ని బస్సుల కండిషన్లు మెరుగు పరచాలని, గ్యారేజీ కార్మికులకు సరైన టూల్స్, మెటీరియల్స్ సకాలంలో సప్లై చేయాలని, దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ఏడిసి షఫ్లింగ్ను వెంటనే చేయాలని, అన్ని కేటగిరీలలో ఖాళీగా ఉన్న ఏ.డిసి జూనియర్ అసిస్టెంట్, డ్రైవర్, కండక్టర్ల, పోస్టులు వెంటనే పూర్తి చేయాలని డ్రైవర్ కి లో ఉన్న తిరుపతి వన్ మ్యాన్ సర్వీసులను వెంటనే రద్దుచేసి డబల్ డ్రైవర్లను వేయాలని, డ్రైవర్, కండక్టర్లకు డ్యూటీ చాటును వెంటనే క్రొత్తగా వేసి అమలు చేయాలని సమస్యల మీద వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపో చైర్మన్ కిరణ్ కుమార్ ,రాజారెడ్డి, టీఎస్ నాథ్ తిప్పారెడ్డి ,షబ్బీర్, విజయలక్ష్మి,ఎస్ పి ఎం భాష,మారుతి, క్రిష్టప్ప వక్కల రాజా తదితరులు పాల్గొన్నారు.

## కాలువపై నిర్లక్ష్యం తగదు

### మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టండి

### నీటిపారుదల శాఖ డిఈకి సూచించిన కమిషనర్



**హిందూపురం, అక్టోబర్ 22 (ఆంధ్ర పత్రిక):** నీటిపారుదల శాఖ ఆధీనంలో ఉన్న కాలువల పైన ఆ శాఖ అధికా రులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదని, వెంటనే గండిపడిన కాలువను మరమ్మత్తు చేయించాలని నీటిపారుదల శాఖ డిఈ యోగానందకు మున్సిపల్ కమిషనర్ సంగం శ్రీనివాసులు సూచించారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల పెన్నా కుమద్వతి ప్రాజెక్టు నీళ్లు చేరాయి. ఆ నీటిని నీటి పారుదల శాఖ కాలువ ద్వారా కొట్నూరు చెరువుకు మళ్ళించారు. అయితే ఈ కాలువకు అహ్మద్ నగర్ వద్ద గండిపడి నీళ్లు లికేజీ అయ్యి అహ్మద్ నగర్ ప్రాంతంలోకి నీళ్లు చేరాయి. ఈ విషయాన్ని స్థానికులు మంగళవారం ఉదయం మున్సిపల్ కమిషనర్ సంగం శ్రీనివాసుల దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఆయన అధికారులతో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలన చేశారు. కాలువ గండి పడిన విషయం గమనించి, నీటిపారుదల శాఖ అధికారులు అక్కడికి పిలిపించుకుని, వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని సూచించారు. అనంతరం ద్విచక్ర వాహనంలో ఆ ప్రాంతంలో పర్యటించి, మురుగు కాలువలోకి మళ్ళించి, పారిశుధ్య కార్మికులచే ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయించారు. అదేవిధంగా పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు అన్నింటిని అధికారులతో కలిసి ద్విచక్ర వాహనంలోనే పరిశీలన చేసి అధికారులకు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కౌన్సిలర్ డిఈ రమేష్, మున్సిపల్ అధికారులు రాము, రామాంజనేయులు, శానిటరీ ఇన్స్ పెక్టర్ శంకర్, నిజాం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి

## విరాళం అందజేత

**హిందూపురం, అక్టోబర్ 22 (ఆంధ్ర పత్రిక):** పట్టణ పరిధిలోని సడ్లపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి పలువురు విరాళాలను మంగళవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా నవీన్ కుమార్ రూ. 10,116లు, మదన గోపాల్ రూ. 10,116లు, కె. శివారెడ్డి రూ. 11,116 రూపాయలను ఆలయ కమిటీ సభ్యులకు అయన విరాళాన్ని అందజేశారు. గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయాన్ని పునరుద్ధరిస్తూ నూతనంగా నిర్మించడం ఆనందదాయకంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో శివారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, బసప్ప, అంజినప్ప, ఆలయ అర్చకులు హనుమంతరావుతో పాటు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# పథకాలకు ఆకర్షితులై వైసిపి కౌన్సిలర్లు తెదేపా చేరికలు

ఎమ్మిగనూరు, అక్టోబరు 22 ,(ఆంధ్ర పత్రిక) : కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్శితులై వైసిపి ముగ్గురు మున్సిపల్ కౌన్సిలర్లు.వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. మంగళవారం ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర రెడ్డి నివాసం నందు వైయస్సార్సీపి ముగ్గురు మున్సిపల్ కౌన్సిలర్లు సరోజ. వాహిద్. స్వాతి వీరితోపాటు వైసిపి సోషల్ మీడియా. నాయకులు మన్సూర్ బాషా జహీర్.వినయ్. మాజీ కౌన్సిలర్ వహాబ్ తోపాటు తదితరులు వైయస్సార్సీపి వీడి ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. తెదేపా తీర్థం పుచ్చుకున్న వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర రెడ్డి ఆహ్వానించారు. తెదేపా చేరిన మున్సిపల్ కౌన్సిలర్లు. వైసీపీ నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమన్నారు.గత వైసిపి ప్రభుత్వంలో వార్డులో ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని ఎమ్మెల్యే బివి ఆశీస్సులతో వార్డు అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే బివి మాట్లాడుతూ పట్టణ అభివృద్ధిలో భాగస్వాములు కావడానికి కౌన్సిలర్లు పార్టీలో చేరడం సంతోషకరమన్నారు. గత ఐదేళ్లుగా టిడిపి పార్టీ కోసం కష్టపడిన నాయకులు కార్యకర్తలు ఉన్నారన్నారు. వారికి పార్టీ సముచిత స్థానం కల్పించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా పార్టీలో మోసం చేయాలని మోసపూరిత డ్రామాలు చేసిన వ్యక్తులు ఉన్నారని తెలిపారు. వైసీపీలో కౌన్సిలర్లు వారి వారి వార్డులో ఒక వైపు కూడా అభివృద్ధికి నోచుకోలేదని ఎద్దేవా చేశారు. చివరికి స్థానిక సంస్థల నిధులు కూడా మాజీ సీఎం జగన్ గందరగోళ పరిస్థితి తీసుకొచ్చారని మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీకి కష్టపడిన నిజాయితీ కార్యకర్తలను ఏరోజు మర్చిపోడని గుర్తించు కోవాలన్నారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి అజెండాతో ప్రతి ఒక్కరు ముందుకు పోవాలని స్పష్టం చేశారు. వైసీపీ హయాంలో వార్డుల్లో అభివృద్ధి చేసుకోలేక పోయారు, కౌన్సిలర్లు వార్డు ప్రజలకు ఇచ్చిన హామీలను తాను నెరవేరుస్తానని ఎమ్మెల్యే బీవీ

పథకాలకు ఆకర్షితులై వైసిపి కౌన్సిలర్లు తెదేపా చేరికలు



స్పష్టం చేశారు. పార్టీలో చేరిన వారి పార్టీ అభ్యున్నతికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరే విధంగా పని చేయాలని పిలుపునిచ్చారు.

# పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పంటలను పరిశీలించిన ఏవో రామ్మోహన్




ఆత్మకూరు ,అక్టోబరు 22 ,(ఆంధ్ర పత్రిక) : మర్రిపాడు మండలంలోని అల్లంపాడు మరియు చినమాచనూరు గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి . రామమోహన్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.మినుము మరియు కంది పంటలను పరిశీలించడం జరిగింది. అల్లంపాడు గ్రామంలో సాగులో ఉన్న మినుము -932 రకాన్ని పరిశీలించారు. మినుము పంటలో చిత్తపురుగులను ఆశించటం వలన ఆకులకు రంధ్రాలు ఉండటం గమనించారు. దీని యొక్క నివారణకు క్లోరిఫైరిఫాస్ 50% EC 2.5 ml/1లీ చొప్పున పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖల అధికారులు అయిన AEO వెంకటేశ్వర్లు, VAA పవన్ కళ్యాణ్ ,AMC మునీంద్ర , అన్వరపు నారాయణరెడ్డి, శ్రీకాంత్ ,శ్రీహరి ,గూడల శ్రీనివాసులు , SK ఖాజా హుస్సేన్, D.రామకృష్ణారెడ్డి,D.శ్రీను,చెన్న కృష్ణయ్య తదితర నాయకులు గ్రామస్తులు మరియు రైతులు పాల్గొన్నారు.

# పరవళ్ళు తొక్కుతున్న అమడగూరు చెరువు







## పొంగి పొర్లుతున్న వాగులు,వంకలు

## భారీ వర్షంతో నిలిచిన రాకపోకలు

## కిటకిటలాడుతున్న సందర్శకులు

**అమడగూరు, అక్టోబర్ 22 (ఆంధ్రపత్రిక):** మండలంలో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలం అతలాకుతలంగా మారింది.మంగళవారం మండల కేంద్రంలోని చెరువు నిండి పొంగి పొర్లుతు పరవళ్ళు తొక్కుతుంది.సోమవారం రాత్రి కురిసిన భారీ వర్షాలకు అమడగూరు పెద్ద చెరువు ఉధృతంగా ప్రవహిస్తుంది.దీంతో పలు గ్రామాల ప్రజలు ఆయా గ్రామాల్లోనే ఉండాల్సిన పరిస్థితి నెలకొంది.వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు ఉద్యోగులు ఈ రహదారులు గుండా రావాల్సి ఉంటుంది.అలాగే అమడగూరు నుంచి కర్ణాటకకు వెళ్లే రహదారి ఇదే కావడంతో రాకపోకలు నిలిచిపోయాయి.ఈ సందర్భంగా మండల యస్ఐ వెంకటనారాయణ పరిస్థితిని సమీక్షించి వరద ప్రవాహం ఉధృతంగా ఉండడంతో వాహనాల రాకపోకలను నిలిపివేసి, ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా వేరే దారిగుండా వాహనాల రాకపోకలు సాగించేలా చర్యలు చేపట్టారు.అధిక వర్షాల దృష్ట్యా లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెరువులు,నీటి కుంటలు అతి సమీపంలో ఉండటంతో పిల్లలు అటువైపుగా వెళ్లకుండా చూసుకోవాలని, వాహనదారులు జాగ్రత్తలు పాటించాలని యస్ఐ వెంకటనారాయణ,తహసీల్దార్ రామనాథరెడ్డి తెలిపారు.భారీ వర్షాలతో మండల పరిధిలోని ఏ.కొత్తపల్లి, పేరవాండ్లపల్లి చెరువులు,పొంగి పొర్లుతున్నాయి.వాగులు నిండు కుండలా దర్శనమిస్తున్నాయి.అధిక వర్షం కారణంగా మండల వ్యాప్తంగా పలు పంటలు దెబ్బతిన్నాయి.

# అనుమానాస్పద వ్యక్తులపై పోలీసులు సోదాలు

## శాంతినగర్‌లో పోలీసులు కార్డన్ సర్చ్



ఎమ్మిగనూరు, అక్టోబరు 22 ,(ఆంధ్ర పత్రిక) : పట్టణంలోని అబ్బాస్ థియేటర్ శాంతినగర్ లో మంగళవారం అనుమానస్పద వ్యక్తుల ఇళ్ళపై పోలీసులు సోదాలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డిఎస్పీ ఎం. ఉపేంద్ర బాబు. నలుగురు సిఐలు. నలుగురు ఎస్సైఐ లు. 38 మంది సిబ్బంది కార్డన్ సర్చ్ భాగంగా నాటు సారా, ఎన్ డిపిఎల్ (కర్ణాటక లిక్కర్, తెలంగాణ లిక్కర్), గంజాయి మరియు మత్తు పదార్థాల పై వస్తువులు, వాహనాల మీద సోదాలు నిర్వహించడమైనది.కాలనీ లో ఉన్న రౌడీ షీటర్ ల కదలికలను, వారి నడవడికను, వారు ప్రస్తుతం చేస్తున్న పనుల వివరాల గూర్చి తెలుసుకున్నారు. అనంతరం డిఎస్పీ ఆ కాలనీ వాసులతో మాట్లాడుతూ ఎటువంటి అక్రమ, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడరాదన్నారు. పిల్లలను మంచి ఉన్నత చదువులు చదివించుకోవాలని, చెడు వ్యసనాలకు లోనుకాకుండా, మంచి భవిష్యత్ కోసం సన్మార్గంలో ఉండాలన్నారు. అత్యాశపడి మోసపోవడం , నష్టపోవడం ఉండరాదని తెలిపారు. ఏదైనా కాలనీ లో శాంతి భద్రతల సమస్య తలెత్తితే పోలీసులకు తెలపాలన్నారు. ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతాలు కల్గిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకొనబడతాయన్నారు. అటువంటి వారిపై రౌడీ షీట్ లు ఓపెన్ చేయించి వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకొనబడతాయన్నారు. ప్రజలు నిర్భయంగా పోలీసులకు సమాచారం తెలపవచ్చునన్నారు. సమాచారం తెలిపిన వ్యక్తుల వివరాలను రహస్యంగా ఉంచబడునని తెలియజేశారు.

# రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి నుంచి వదిలే ప్రభుత్వ ఉద్యోగాలకు ఎస్సీ ఎస్టీ వర్గీకరణ అమలు చేయాలి

కర్నూల్ ,అక్టోబరు 22 ,(ఆంధ్ర పత్రిక) : జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా అధ్యక్షులు ముత్తు సుమాల మాదిగ ఆధ్వర్యంలో నేడు కర్నూలు జిల్లా అధికారులను కలిసి, ఈ సందర్భంగా జై భీమ్ ఎమ్మార్పీఎస్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ, జై భీమ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జడ రవి మాదిగలు మాట్లాడుతూ ఆగస్టు 1వ తేదీన ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడం హర్షనీయం.ఈ తీర్పు భారత రాజ్యాంగంలో ఉన్న ఆర్టికల్ 341,342 , 16(4) రాజ్యాంగ జనాభా ధమాషా ప్రకారం ఎక్కువ జనాభా ఉంటే వర్గీకరణ ఆయా రాష్ట్రాలే చేసుకోవాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, ఇప్పటినుండి ప్రభుత్వ ఉద్యోగాల నోటిఫికేషన్ లు వదిలిన వాటికి, రేపు జరగబోయే గ్రామ, మండల,పురపాలకలల్లో రాజకీయ పదవులుకు ఎస్సీ ఎస్టీ వర్గీకరణ అమలు చేయాలి. ప్రైవేట్ రంగాల్లో ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ లు అమలు చేయాలి. కేంద్ర ప్రభుత్వం 2023 ఏప్రిల్ నెలలో పాత చట్టాలు తీసివేసి, కొత్త చట్టాలు %దీచీూ, దీచీూ, దీూా% లు తీసుకోరావడం సామాన్య ప్రజలు గొంతు నొక్కే విధంగా ఉన్నాయని మాట్లాడి, మా వాడాలో మా రాజ్యం కూడా తీసుకొస్తూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉండే ప్రతి ప్రవేట్ స్కూల్లో ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు ఎస్సీ ఎస్టీ కులాలకు 25% సీట్లు ఉచితంగా అమలుపరచని పాఠశాలలపై చర్యలు తీసుకొని, సీజ్ అయ్యేంతవరకు పోరాటం చేస్తామని,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉండే ఇండస్ట్రీలో స్థానికులకు 80% ఉద్యోగాలు సక్రమంగా అమలుపరచాలి.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉండే దళిత గిరిజనులకు ప్రతి చేతికి రాజ్యాంగాన్ని అందజేసి,ప్రశ్నించే తత్వాన్ని నేర్పిస్తూ రాజ్యాధికారం వైపు నడిపిస్తూ,ఎస్సీ ఎస్టీ ఉద్యోగస్తులకు సక్రమంగా ప్రమోషన్లు అమలు చేయాలి,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు పట్టిష్టంగా పనిచేసేలాగా పోరాటం చేస్తూ, అంటరానితనం కులవివక్షత నిర్మూలన అయ్యేంత వరకు పోరాటం చేస్తూ,బడుగు బలహీన వర్గాలు ఐకమత్యం చేసి, రాజ్యాధికారం సాధిస్తామని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రశాంత్, జై



భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా అధికార ప్రతినిధి సత్యన్న, జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండల అధ్యక్షులు శావల బుజ్జిబాబు,జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండలం ఇన్చార్జి చింపిరి చిన్న పోతప్ప,జై భీమ్ ఎంఆర్పిఎస్ నందవరం మండల ప్రధాన కార్యదర్శి శావల శాంతిరాజు, జై భీమ్ ఎమ్మార్పీఎస్ నందవరం మండల కన్వీనర్ శావల సత్యానందం, జై భీమ్ ఎంఆర్పిఎస్ నందవరం మండల నాయకుడు పరంపోగు సురేష్, జై భీమ్ ఎమ్మార్పీఎస్ కర్నూల్ జిల్లా నాయకుడు పోలకల్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు

## సర్కిల్ ఇన్స్ స్పెక్టర్

## గోపాల కృష్ణ ఉరుకుందు పై కేసు నమోదు

ఎమ్మిగనూరు. అక్టోబరు 22 ,(ఆంధ్ర పత్రిక) : యువత ఎవరైనా ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు మంగళవారం ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ మాట్లాడుతూ నిన్న జరిగిన సంఘటన ఓ బాలుడు పట్ల అసహజంగా ప్రవర్తించిన తీరుపై పట్టణానికి చెందిన గోపాల కృష్ణ ఉరుకుంద అనే వ్యక్తి పై స్వలింగ సంపర్కం యాక్ట్ కింద కేసు నమోదు చేసి రిమాండ్ తరలించడం జరిగిందన్నారు.



# యురోనియం తవ్వకాల నిలుపుదలకు ప్రాణాలైనా సిద్ధం చేస్తాం : మల్లెల రంగడు

**దేవనకొండ అక్టోబర్ 22 (ఆంధ్ర పత్రిక) :** కర్నూల్ జిల్లాలో గత వారం రోజుల నుండి p. కోటకొండ, కప్పట్రాళ్ల బేతపల్లె చెల్లల చెలిమెల జిల్లెలబుడకల, మాదాపురం ఓబులాపురం బండగట్టు, నెల్లిబండ గ్రామాలలో యురేనియం వెలికితీతపై ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఈ సంఘటనను ఉద్దేశించి పి కోటకొండ గ్రామవాసి మల్లెల రంగడు మాట్లాడుతూ ప్రజలందరూ స్వచ్ఛందంగా ఏ రాజకీయాపార్టీ కి సంబంధం లేకుండా మానవ మానవుడు కోసం మన ఉనికిని మనమే కాపాడుకోవాలని ఈ చుట్టూ గ్రామప్రజలుకు మా ఆరాధదైవం శ్రీ కౌలుట్లచెన్నకేశవ స్వామి దేవాలయం దగ్గర లోనే యురేనియం తవ్వకం జరిగితే ఆస్వామినే శాశ్వతంగా కోల్పోతామని అంతే కాకుండ ఫారెస్ట్ కు చుట్టూ ఉన్న గ్రామాలు యురేనియం ప్రభావం తో వాతావరణం, వృక్షాలు, పశు సంపద, మానవుని ఉనికిని కోల్పోయే ప్రమాదం ఉందని.యూరినియం తవ్వకాలు గత ప్రభుత్వం లో పర్మిషన్ ద్వారా జరిగింది. ఇప్పుడు ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు 60 కోట్ల తో పనులు చేపట్టేల సమాచారం తెలిసిందని.



అందుకనే అన్నీ గ్రామాల ప్రజలు పార్టీలకతీతంగా ఐక్యమత్యంతో కలిసియూరియం బాధిత గ్రామలైన p కోటకొండ , కప్పటరాళ్ల, బేతపల్లి, జిల్లెడబుడేకలా, మాదపురం, చెల్లెలాచేలిమ మరియు చాలా గ్రామాలు భూగర్భ జలాలు కలుషిత మై మన పచ్చని పొలాలు చేరి వాటిని త్రాగడం వలన నీరంతా విషం గా మారి మనుషులు మరుగుజ్జులుగా మధుమేహ వ్యాధితో ఊపిరితిత్తులు చెడిపోయే ప్రమాదం ఏర్పడుతుందని అందువలన మనం కూడా మన ఉనికి కాపాడుకోవాలని యూరినేయం బాధిత గ్రామప్రజలు ఒకప్పుడు ఫ్యాక్షన్ కోసం ప్రాణాలు పోగొట్టుకున్నామని కానీ ఇప్పుడు యూరోనీయం కోసం ప్రాణ త్యాగాలకైనా సిద్ధంగా ఉండాలని రాయలసీమ త్యాగాలు మనకు కొత్తేమీ కాదని పాలగారులైన కప్పట్రాళ్ల,పౌరుషానికి మారుపేరైనా పికోటకొండ ప్రజలంతా ఉప్పెనపెను ఉప్పెనాలా కదంతోక్కి కలిసి ప్రభుత్వం దిగుచ్చి యురేనియం తవ్వకాలు శాశ్వతంగా నిలుపుదల చేసేలా నిర్ణయం తీసుకొచ్చేవిదంగా దపా దపా లుగా ఉద్యమం లా ప్రతి గ్రామల్లో ఒక కమిటీ వేసి ప్రజలందరిని యురేనియం వలన భవిష్యత్ లో జరిగే సంఘటనలను తెలియపర్చి చైతన్య వంతులను చేసే విదంగా భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక బద్దంగా చేపట్టి మన ఉనికి ని కాపాడవలసిన సమయం ఆసన్న మైదని వారు పిలుపు నిచ్చారు.

# విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి



**కల్లూరు, అక్టోబర్ 22 (ఆంధ్ర పత్రిక) :** పులిచెర్ల మండలం కల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళ వారం చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆకస్మికంగా సందర్శించి పలు సూచనలు ,సలహాలు ఇచ్చినట్లు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీ వాణి తెలి పారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లా డుతూ నాడు - నేడు ఫేస్ వన్, ఫేస్ టు నిర్మాణ పనుల్లో భాగంగా అదనపు తరగ తులు నిర్మాణాలను పరిశీలించి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.మధ్యాహ్న భోజన నాణ్యత ,విద్యార్థులకు సురక్షిత మంచినీరు, విద్యార్థుల హాజరు ,దీర్ఘకాలికంగా పాఠశాలకు హాజరు కాని విద్యార్థుల గురించి ఆరా తీశారు .తదుపరి విద్యార్థులకు ఉపయోగించే నీటి ట్యాంకులను వారం రోజుల్లో శుభ్రం చేయించాలని మండల అభివృద్ధిఅధికారినిఆదేశించారు .పాఠశాలకు ఇంకా నిర్మాణం చేపట్టవలసిన ప్రహరీగోడ మంజూరు కు ఆదేశాలు మంజూరు చేస్తామని అన్నారు. అనంతరం పాఠశాలలో ఆయా, మధ్యాహ్న భోజన కార్మికులతో వారి నెలవారి జీతాల గురించి ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ వెంట మండల విద్యాశాఖ అధికారులు సిద్ధరామయ్య ,పోకల తాతయ్య ,మండల అభివృద్ధి అధికారి రాజశేఖర్ బాబు, పాఠశాల కమిటీ చైర్మన్ అష్రఫ్, ఉపాధ్యాయులు, వెంకట సిద్ధులు ,రాజేంద్ర తదితరులు ఉన్నారు.

# ఆధార్ క్యాంపులను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## మండల అభివృద్ధి అధికారి దివిజ సంపతి



**ఖాజీపేట అక్టోబర్ 22 (ఆంధ్ర పత్రిక) :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఖాజీపేట మండల పరిధిలోని ఖాజీపేట సచివాలయం 2 లో నిర్వహించిన ఆధార్ సెంటర్ ను మంగళవారం రోజున మండల అభివృద్ధి అధికారి దివిజ సంపతి పరిశీలించారు అనంతరం వారు మాట్లాడుతూ ఖాజీపేట మండలంలో 22వ తారీకు నుండి



25 వ తారీకు వరకు నాలుగు రోజుల పాటు ఆధార్ క్యాంపులు నిర్వహిస్తామని మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు ఖాజీపేట 2 సచివాలయం లో 22వ తారీఖున అప్పనపల్లి గ్రామ సచివాలయం లో 23 తారీకున పత్తూరు గ్రామ సచివాలయంలో 24వ తారీఖున తవారిపల్లె గ్రామ సచివాలయంలో 25 వ తారీఖున ఆధార్ క్యాంపులు నిర్వహించ బడతాయన్నారు ఆధార్ కార్డులో మార్పులు చేర్పులు ఆధార్ కు ఫోన్ నెంబర్ లింక్ చేయడం మరియు ఫోటో మార్పు సవరణ చేయడం తదితర అంశాలను సవరించుకోవచ్చని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఖాజీపేట సచివాలయం1 డిజిటల్ అసిస్టెంట్ నరసింహులు సచివాలయం 2 డిజిటల్ అసిస్టెంట్ ముల్లపాక.కిరణ్ కుమార్ తవారిపల్లె డిజిటల్ అసిస్టెంట్ మహమ్మద్ రఫీ టి.డి.పి నాయకులు దాసరి.శ్రీనివాసులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ గురుకుల పాఠశాల పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

కల్లూరు అక్టోబర్ 22(ఆంధ్ర పత్రిక) పులిచెర్ల మండలం లోని మతుకు వారి పల్లె వద్ద నూతనంగా నిర్మిస్తున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం, మహాత్మా జ్యోతి బాపులే బీసీ బాలికల గురుకుల పాఠశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న పనులను సకాలంలో పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట సర్పంచ్ గిరిధర్ రెడ్డి, ఎంపీడీవో రాజశేఖర్ బాబు, ఎంఈఓ లు సిద్ధరామయ్య, పోకల తాతయ్య ఎస్సై వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.



# పేదలకు మల్టీ స్పెషాలిటీ వైద్యం అందిస్తున్న చీరాల ఏరియా వైద్యశాల

**150 పడకల అవసరం ఉంది - రోగుల సంరక్షణ కోసం 24 గంటల వైద్య సేవలు : సూపరింటెండెంట్ సుభాషిణి**







**చీరాల, అక్టోబర్ 22 (ఆంధ్రపత్రిక) :** పేద ప్రజలకు మల్టీ స్పెషాలిటీ వైద్యం చీరాల ప్రభుత్వ ఏరియా వైద్య శాలలో అందిస్తున్నామని సూపరింటెండెంట్ పి .సుభాషిని తెలిపారు. మంగళవారం ఆమె కార్యాల యంలో విలేకరులతో వైద్యశాలలో అందిస్తున్న సేవలు వసతులు వివరాలను వెల్లడించారు. ఏరియా వైద్యశాలలో ప్రస్తుతం ఉన్న వంద పడకలను మరో 50 పడకలు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే ఈ విషయాన్ని ప్రభుత్వం ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వెళ్ళటం జరిగింది అన్నారు. హెచ్ ఎస్ కమిటీ ఏర్పాటు జరిగింద న్నారు. చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాల కొండయ్య సహకారంతో రానున్న రోజుల్లో ఏరియా వైద్యశాల అభివృద్ధి కోసం కృషి జరుగుతుందన్నారు. ప్రస్తుతము వంద పడకలతో ఉన్న ఈ వైద్యశాలలో 130 మంది ఇన్ పేషెంట్లు చికిత్స పొందేలా అమరిక చేశామన్నారు. 11 ఎకరాల సువిశాల ప్రాంతంలో ఉన్న ఈ వైద్యశాలను భవిష్యత్తులో పూర్తిస్థాయిలో విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు.

**రోగుల రాక ఎక్కువ:** వాణిజ్య కేంద్రమైన చీరాల పరిసర గ్రామాలు అధికంగా ఉండటం వలన ఏరియా వైద్యశాలకు నిత్యం రోగుల రాకపోకలు చాలా ఎక్కువగా ఉంటుందన్నారు. అలాగే ఇక్క డ చికిత్స పొంది సంతోషంగా ఇళ్లకు వెళ్లే వారి సంఖ్య కూడా అధి కంగానే ఉంటుందన్నారు. ముఖ్యంగా ఇక్కడ కాన్పులు ఎక్కువగా ఉంటాయన్నారు.

**ప్రత్యేక వైద్య నిపుణులు ఉన్నారు :** చీరాల ఏరియా వైద్యశాలలో వివిధ విభాగాల వైద్య నిపుణులు ఉన్నారని చెప్పారు. ప్రసూతి వైద్య నిపుణులు 4, చిన్నారుల వైద్య నిపుణులు 2, జనరల్ సర్జన్లు ఇద్దరు .జనరల్ ఫిజీషియన్లు ఇద్దరు ఉండాలి.కానీ ఒకరు మాత్రమే ఉన్నారు. కంటి వైద్య నిపుణులు 1, చర్మవ్యాధి నిపుణులు 1, ఈ ఎన్ టీ 1, ఎముకల వైద్య నిపుణులు ప్రస్తుతం లేరన్నారు. ఒక దంత వైద్య నిపుణులు, ఇద్దరు మత్తు డాక్టర్లు, ఇద్దరు ఫిజి యోథెరపిస్టులు, ఒక రేడియాలజిస్ట్, ఒక పెథాలజిస్ట్, ముగ్గురు జన రల్ సర్జన్లు, ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు. జనరల్ ఫిజీషియన్ ఒకరే ఉన్నారు. మరో జనరల్ ఫిజీషియన్ అవసరం ఉంది.

**100 మంది పారా మెడికల్ సిబ్బంది:** ఇక్కడ వందమంది పారా మెడికల్ వైద్య సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. వారు వారికి కేటాయించిన విధుల్లో పని చేస్తున్నారు. వీరిలో నర్సులు కాంపౌండర్లు ఏఎన్ఎంలు ఇతర వర్కర్లతో పాటుగా కంప్యూటర్ ఆపరేటర్లు,పారిశుధ్య సిబ్బంది కూడా ఉన్నారు.

**అత్యధికంగా ఒపి :**అత్యధికంగా ప్రతిరోజు 400 నుంచి 700 వరకు ఓపి ఉంటుంది. అలాగే నిత్యం 120 వరకు అడ్మిషన్లు ఉంటాయన్నారు. నెలకు సరా సరి 100 వరకు డెలివరీలు చేస్తున్నట్లు ప్రకటించారు. 50 శాతం నార్మల్ డెలివరీలు ఉంటాయని మరో 50 శాతం ఆపరేషన్ ద్వారా డెలివరీలు చేస్తున్నట్లు వివరించారు. అలాగే ఎయిర్ కండిషన్ ప్రసూతి వార్డు ఉందన్నారు. వీటితోపాటు మెడికల్ ఐసీయూ సదుపాయం కలదు.

**నిత్యం ఆక్సిజన్ సరఫరా :** అత్యవసర రోగుల కోసం నిత్యం ఆక్సిజన్ సరఫరా అందుబాటులో ఉందన్నారు. ఏరియా వైద్యశా లలో 85 ఆక్సిజన్ కాన్సన్ ట్రేటర్లు ఉన్నాయి. అలాగే సెంట్రల్ ఆక్సి జన్ యూనిట్లు ఈ వైద్యశాలలో రెండు ఉన్నట్లు చెప్పారు. కరోనా సమయంలో ఆక్సిజన్ల వినియోగం చాలా ఎక్కువగా జరిగిందన్నారు అనేకమంది పేషెంట్లకు వీటి ద్వారా చికిత్స అందించి ఎంతోమంది ప్రాణాలను కాపాడినట్లు చెప్పారు.

**బ్లడ్ బ్యాంక్ సదుపాయం :** ఇక్కడ బ్లడ్ బ్యాంక్ సదుపాయం ఉందన్నారు. దీనికి అనుబంధంగా 6 స్టోరేజ్ సెంటర్లు ఉన్నాయని అన్నారు. అద్దంకి, మార్టూరు, పర్చూరు, రేపల్లె ,పీవీ పాలెం నిజాం పట్నం ప్రాంతాల్లో స్టోరేజ్ సెంటర్లు ఉన్నాయన్నారు. నిత్యం అత్యవ సరమైన రోగులకు రక్తం ఎక్కించటం జరుగుతుందని పేర్కొన్నారు.

**న్యూ బాన్ స్టెబిలైజేషన్ యూనిట్ :** పుట్టిన శిశువుల కోసం ఏవైనా ఇబ్బందులు ఏర్పడితే వారి చికిత్స కోసం న్యూ బాన్ స్టెబిలైజేషన్ యూనిట్ అందుబాటులో ఉందన్నారు. 10 బెడ్లు యూనిట్లో ఉన్నా యన్నారు. పుట్టిన చిన్నారులకు ఆరోగ్య సమస్యలు ఏర్పడినప్పుడు వారిని ఇక్కడ పెట్టి చికిత్స అందిస్తామని వివరించారు.

**ఉచిత సిటీ స్కాన్ సెంటర్ :** చీరాల ఏరియా వైద్యశాలలో ఉచిత సిటి స్కాన్ సెంటర్ అందుబాటులో ఉందని చెప్పారు. సిటీ స్కాన్ అవసరమైన వారు నిత్యం ఇక్కడ ఉచితంగా స్కాన్ సదుపాయం పొందగలుగుతున్నారని అన్నారు. తమ వైద్య శాల ద్వారా అయితే పూర్తి ఉచితంగా సిటి స్కాన్ తీయడం జరుగుతుందన్నారు. బయట నుంచి డాక్టర్ల సిఫారసు ఉంటే తక్కువ ధరలతో ఇక్కడ సిటి స్కాన్ సెంటర్లో పరీక్షలు చేస్తారని చెప్పారు. 24 గంటలు సిటీ స్కాన్ సెంటర్ అందుబాటులో ఉంటుందన్నారు.

**15 బెడ్లతో డయాలసిస్ యూనిట్:** కిడ్నీ వ్యాధిగ్రస్తులకు 15 బెడ్లతో డయాలసిస్ యూనిట్ ఈ వైద్యశాలలో అందుబాటులో ఉందన్నారు. డయాలసిస్ పేషెంట్లకు కావలసిన అన్ని మందులు ఉచితంగా ఇచ్చి ఉచితంగానే డయాలసిస్ చేస్తున్నట్లు చెప్పారు. డయాలసిస్ చేసే టెక్నీషియన్లు ఎప్పుడు అందుబాటులో ఉంటూ ఎంతోమందికి డయాలసిస్ సేవలు అందిస్తున్నారని చెప్పారు.

**ఏ ఆర్ టీ సెంటర్ :** హెచ్ఐవి పేషంట్ల కోసం పూర్తిస్థాయిలో ఇక్కడ చికిత్స అందిస్తున్నామన్నారు. వీరికి ఉచితంగా రక్త పరీక్షలు, మందులు, భోజనం అందిస్తామన్నారు. అవసరం మేర వీరిని ఇన్ పేషెంట్లుగా చేర్చుకుంటామని చెప్పారు. మెరుగైన వైద్య సూచనలు సలహాలు అందించి నివారణ కోసం కృషి చేస్తామన్నారు.

**కుటుంబ నియంత్రణ :** ఏరియా వైద్యశాలలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు ఉచితంగా అందిస్తామన్నారు. కుటుంబ నియంత్రణ ప్రత్యేక నిపుణులు సిబ్బంది అందుబాటులో ఉన్నారు. ఆపరేషన్ చేసుకున్న వారికి రూ 600 ప్రోత్సాహకం అందిస్తున్నామని వెల్లడించారు.

**పూర్తి స్థాయిలో రక్త పరీక్ష ల్యాబ్ :** అత్యాధునిక పరికరాలతో పూర్తిస్థాయిలో రక్త పరీక్ష ల్యాబ్ ఉందన్నారు. సుమారు 63 రకాల రక్త పరీక్షలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అన్ని పరీక్షలు పూర్తి ఉచితంగా చేస్తామని అన్నారు. ముఖ్యంగా హెచ్ఐవి, హెచ్ బి ఎస్ ఏ జి, హెచ్ సి వి, హెచ్బీఏఐసి పరీక్షలు నిర్వహిస్తామని చెప్పారు. షుగర్ వ్యాధిగ్రస్తులు ప్రతి మూడు నెలలకు ఒకసారి ఈ పరీక్షలు తప్పకుండా చేయించుకోవాలని చెప్పారు.

**2 ఎక్స్ రే యూనిట్లు:** తమ వైద్యశాలలో రెండు ఎక్స్ రే యూనిట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. అవసరమైన మేర రోగులకు ఇక్కడ ఎక్స్ రే లు తీస్తాము.

**అల్ట్రాసౌండ్ స్కానింగ్ యూనిట్ :** వైద్యశాలలో ఆధునిక పరికరాలతో అల్ట్రా సౌండ్ స్కానింగ్ యూనిట్ ఉందన్నారు. మూడు స్కానింగ్ మిషన్లు అందుబాటులో ఉన్నట్లు చెప్పారు.సూచిక్షితులైన టెక్నీషియన్లు స్కానింగ్ చేస్తారు.

**ఉచిత ఫిజియోథెరపీ :** పక్షవాతం వ్యాధిగ్రస్తులకు దీర్ఘకాల నడుము నొప్పి ఉన్న పేషెంట్లకు, ఇతర వైకల్యాలు ఉన్నవారికి ఉచితంగా ఫిజియోథెరపీ అందిస్తున్నామని చెప్పారు. ఇక్కడ ఉన్న ఇద్దరు ఫిజియోథెరపీ డాక్టర్లు నిత్యము రోగులకు ఫిజియోథెరపీ అందిస్తున్నారని పేర్కొన్నారు.

**ఉచిత కంటి ఆపరేషన్ :** వైద్యశాలలో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేస్తున్నట్లు తెలిపారు. కంటిలో శుక్లము ఇతర కంటి సంబంధిత వ్యాధులకు ఇక్కడ ఆపరేషన్ లు జరుగుతున్నాయి అన్నారు. ప్రతినెల సుమారు 30 ఆపరేషన్లు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. కావున చీరాల పరిసర గ్రామాల ప్రజలు ఏరియా వైద్యశాలలో అందిస్తున్న ఉత్తమ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ప్రభుత్వము మెరుగైన వైద్య చికిత్సల కోసం అన్ని రకాలుగా సహ కారమందిస్తుందన్నారు. రానున్న కాలంలో మరింతగా మెరుగైన సేవలు అందించేందుకు తమ వైద్య సిబ్బంది సిద్ధంగా ఉన్నారని ఆశాభావం వ్యక్తం చేశారు.. హెచ్ ఐ వి పేషంట్ల చికిత్స సూచనలు, సలహాలు,మందులు అందించి వారిని రక్షించడంలో తమ వైద్యశాల గతేడాది రాష్ట్రంలో తొలి స్థానంలో నిలిచిందని అన్నారు.

# పేదల కలెక్టర్‌గా శంకరన్



**బాపట్ల, అక్టోబర్ 22 (ఆంధ్రపత్రిక) :** పేదల కలెక్టర్ గా ఎస్ఆర్ శంకరన్ ప్రజలలో చెరగని ముద్ర వేసుకున్నారని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఎస్ ఆర్ శంకరన్ జయంతి కార్యక్రమం మంగళవారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలో జరిగింది. కలెక్టరేట్ ఆవరణలోని ఎస్ఆర్ శంకరన్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పేదల కలెక్టర్ శంకరన్ నేటి ఐఏఎస్ అధికారులు అందరికీ ఆదర్శప్రాయుడని జిల్లా సంయుక్త కలెక్టర్ చెప్పారు. ఎస్ ఆర్ శంకరన్ మెమోరియల్ ట్రస్ట్ పిసి సాయిబాబు, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మాజీ ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె హరగోపాల్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎస్ చక్రవర్తి, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఎన్ రమేష్ కుమార్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆర్ సుబ్రమణ్యం, ఎపి హెచ్ ఆర్ డి ఐ మాజీ డైరెక్టర్ జనరల్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి డి. చక్రపాణి, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.అనంతరం మనోబంధు ఫౌండేషన్ ఏర్పాటుచేసిన మనోబంధు మొబైల్ వాహనాన్ని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ జెండా ఊపి ప్రారంభించారు. నిరాశ్రయులై, నిరాధారణకు గురైన మానసిక దివ్యాంగులను పునరావాస కేంద్రాలకు వివాహనం తరలిస్తుందన్నారు. రాష్ట్రస్థాయిలో నడిచే మనో బంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివిధ జిల్లాలలో పునరావాస కేంద్రాలు ఉన్నాయన్నారు. ఏ ప్రాంతంలోనైనా మానసిక దివ్యాంగులు ఉంటే వారి భవిష్యత్తు కొరకు మంచి వైద్యం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మనో బంధు ఫౌండేషన్ బి రామకృష్ణమరాజు, సభ్యులు డి ఇమ్మానియేలు, డి ఆర్ ఓ సిహెచ్ సత్తిబాబు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలాల్లో ఎలుకల నివారణపై రైతులకు అవగాహన: ఏవో శాంతి



**పెదకూరపాడు, అక్టోబర్ 22 (ఆంధ్రపత్రిక):** సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం క్రింద పెదకూరపాడు మండలంలో వరి వేసే రైతులకు ఎలుకల నిర్మూలన కోసం బియ్యం నూకలకు బ్రోమో డియాలిన్ కలిపిన మందును100% సబ్సిడీపై రైతులకు పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ అధికా రి తెలియజేశారు. సామూహిక ఎలుకల నిర్మూలన ఒకేరోజు చేపట్టవలసి ఉన్నందున మండలంలోని వరి వేసే గ్రామాలలో ఒకేసారి మందు పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి ఐ. శాంతి తెలియజేశారు.

## సెయింట్ ఆన్స్‌లో విజయవంతంగా నిర్వహించిన

# టైక్వాండో పోటీలు

**-క్రీడల్లో పాల్గొనే విద్యార్థులు మనోధైర్యంతో, శారీరక దృఢత్వం కలిగి ఉంటారు: చీరాల రూరల్ సీఐ శేషగిరిరావు- విద్యార్థులకు స్పోర్ట్స్ వెల్నెస్ తో 1.5 క్రెడిట్స్ - జి. పి. రాజు**






**వేటపాలెం, అక్టోబర్ 22 (ఆంధ్రపత్రిక):** సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ చీరాలలో జేఎన్టీయూ కాకినాడ ఆధ్వర్యంలో అంతర్ కళాశాలల పోటీలతో పాటు యూనివర్సిటీ టీం సెలక్షన్స్ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె జగదీష్ బాబు మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు ఆదేశాలతో యూనివర్సిటీ ఉత్తర్వుల మేరకు కళాశాల వ్యాయామ ఉపాధ్యాయుడు అన్నం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో టైక్వాండో పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జేఎన్టీయూ కాకినాడ యూనివర్సిటీ ఫిజికల్ డైరెక్టర్, ఇంటర్ కాలేజ్ టోర్నమెంట్ సెక్రటరీ డాక్టర్ జి.పి. రాజు పాల్గొన్నారు. విశిష్ట అతిథులుగా చీరాల రూరల్ సిఐ శేషగిరిరావు, వేటపాలెం ఎస్ఐ ఎం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. తమ కళాశాలలో విద్యతోపాటు క్రీడల్లో విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల జరిగిన క్రీడల్లో తమ విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో పలు క్రీడల్లో సెలెక్ట్ అవటం జరిగిందన్నారు. తమ కళాశాల ఎంబీఏ విద్యార్థి సయ్యద్ ఖాజావలి కామన్ వెల్త్ క్రీడల్లో గోల్డ్ మెడల్ సాధించడం జరిగిందన్నారు. అనంతరం రూరల్ సిఐ శేషగిరిరావు మాట్లాడుతూ స్పోర్ట్స్ లో పాల్గొనే విద్యార్థులు శారీరక దృఢత్వాన్ని కలిగి మనోధైర్యంతో ఉంటారన్నారు. స్పోర్ట్స్ సర్టిఫికెట్స్ పొందిన వాళ్లకు ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు.

అనంతరం టైక్వాండో పోటీలను ప్రారంభించారు. క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి దేశ స్థాయిలో పాల్గొనే సామర్థ్యాన్ని పెంచుకోవాలన్నారు. తదుపరి ముఖ్య అతిధి డాక్టర్ జి.పి. రాజు మాట్లాడుతూ సెయింట్ ఆన్స్ కళాశాల నుండి ప్రతి సంవత్సరం ప్రతిభ గల ఉత్తమ క్రీడాకారులు యూనివర్సిటీ స్థాయిలో సెలెక్ట్ అవుతూనే ఉంటారని, గత సంవత్సరం వాలీబాల్ క్రీడల్లో 58 కళాశాలలు పాల్గొంటే మొదటి స్థానంలో సెయింట్ ఆన్స్ నిలిచిందన్నారు. జెఎన్టియు యూనివర్సిటీ క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. గతంలో స్పోర్ట్స్ అండ్ వెల్నెస్ కింద విద్యార్థులకు 0.5 క్రెడిట్స్ ఇవ్వడం జరిగిందని ఈ సంవత్సరం నుండి 1.5 క్రెడిట్స్ గా పెంచబోతున్నారన్నారు. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్ వి రమణమూర్తి, వివిధ విభాగాధిపతులు, జేఎన్టీయూ యూనివర్సిటీ కోచ్ బి ధనేశ్వర రావు, టైక్వాండో ఇన్స్ట్రక్టర్ ఎన్ తులసి, ప్రకాశం జిల్లా టైక్వాండో అసోసియేషన్ నుండి సయ్యద్ సలావుద్దీన్, షేక్ అబ్దుల్ సలాం, ముఖేష్, ఏ అఖిల్ తదితరులు పరిశీలకులుగా పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**బల్లికురవ ,అక్టోబర్ 22 (ఆంధ్రపత్రిక):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మరోసారి మానవత్వాన్ని చాటు కున్నారు.నేడుఅధికాక కార్యక్రమం నిమిత్తం క్యాంపు కార్యాలయం నుంచి ఒంగోలుకు వెళుతున్న క్రమంలో మార్గమధ్యలో త్రోవగుంట వంతెనపై గుర్తుతెలియని వాహనం బైక్‌ను ఢీ కొట్టడంతో, తీవ్ర గాయాలతో రోడ్డుపై పడి ఉన్న ఓవ్యక్తిని చూసిన మంత్రి వెంటనే తన కాన్వాయ్‌ను ఆపారు.హుటాహుటిన ఘటనా స్థలానికి వెళ్లి... క్షతగాత్రుడికి ప్రథమ చికిత్స అందించారు. గాయపడిన వ్యక్తి బల్లికు రవ మండలం, అంబడిపూడి గ్రామానికి చెందిన కొవ్వూరి కోటేశ్వం రావుగా గుర్తించారు.వెంటనే అంబులెన్స్ పిలిపించి ఒంగోలు కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. కిమ్స్ డాక్టర్లకు ఫోన్ చేసి, యాక్సిడెంట్ వివరాలు తెలిపి, క్షతగాత్రుడికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశాలు జారీ చేశారు.

## వేటపాలెం గ్రంథాలయాన్ని సందర్శించిన నిమ్మగడ్డ రమేష్ కుమార్



**వేటపాలెం, అక్టోబర్ 22 (ఆంధ్రపత్రిక):** వేటపా లెం గ్రామంలో 1918 వ సంవత్సరంలో స్థాపించ బడిన ప్రముఖ గ్రంథాల యం సర స్వత నికేతనా న్ని మంగళవారం మాజీ ఎన్నికల కమిషనర్, అడ్మిని స్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ జనరల్ డాక్టర్ నిమ్మగడ్డ రమేష్ కు మార్ సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయము నందు గల వివిధ పుస్తకాలను వివిధ, పత్రికలను నిశితముగా పరిశీలి ంచినారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీ గ్రంథాలయము నందు 1929 లో వదిలి వెళ్లిన వారి చేతి కర్రను స్పృశించి ఎంతో సంతో షము వ్యక్తపరిచారు. లైబ్రరీలో పుస్తకాల భద్రత గురించి తెలుసు కున్నారు. గ్రంథాలయ సెక్రటరీ పల్లపోతు వెంకట్, లైబ్రేరియన్ శ్రీవల్లి గ్రంథాలయ చరిత్రను, విశిష్టతను తెలియజేశారు. సందర్శ కుల పుస్తకంలో రాస్తూ స్వాతంత్ర్య ఉద్యమాన్ని కళ్ళకు కట్టినట్టు సరస్వ త నికేతనం చూపుతున్నదన్నారు. మహాత్మా గాంధీ లాంటి మహా నుభావులు యొక్క చేతి రాత, వారు ఇచ్చినటువంటి చేతి కర్ర భద్ర పరుచుటలో చూపినటువంటి శ్రద్ధ చాలా గొప్ప విశేషమని గ్రంథా లయ కమిటీని ప్రత్యేకంగా అభినందించారు. తన జీవితంలో ఈ గ్రంథాలయ సందర్శన అనేది మరువలేని ఘట్టమన్నారు. మొట్ట మొద టిసారిగా వేటపాలెం విచ్చేసిన సందర్భంగా ఆయనను పట్ట భద్రుల సంఘం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టభద్రు ల సంఘ అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు, కార్యదర్శి సుంకర ప్రసా దు, సహాయ కార్యదర్శి నాగాంజనేయులు, రామ సుబ్బా రావు , నున్నా శివప్రసాద రావు, కాకరపర్తి చంద్రమోహన్, రామ కృష్ణ, మురళీ కృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు నాసిక వీర భద్రయ్య, కర్ణ శ్రీనివాసరావు, పోతురాజు, ఉమారెడ్డిరామారావు పాల్గొన్నారు.

# వయోజనులకు విద్యా బోధనతో అక్షరాస్యత



**బాపట్ల ,అక్టోబర్ 22 (ఆంధ్రపత్రిక):** వయోజనులకు విద్యా బోధనతో అక్షరాస్యత శాతం పెంచేలా అధికారులు చర్యలు తీసు కోవాలని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. వయో జన విద్యపై జిల్లాస్థాయి కమిటీ సమావేశం మంగళవారం స్థాని క కలెక్టరేట్ లోని జేసీ చాంబర్లో జరిగింది. నిరక్షరాస్యు లను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని ఉల్లాస్ (జీవన పర్యంతరం విద్య అవకాశాలను అందించడం) కార్యక్రమాన్ని కేంద్ర ప్రభు త్వం చేపట్టిందని జిల్లా సంయుక్త కలెక్టర్ తెలిపారు. అక్షరాస్యత లేని మహిళలను గుర్తించాలన్నారు. ఈ విద్యా సంవత్సరంలో 15, 268 మంది నిరక్షరాస్యులను గుర్తించి అక్షరాస్యులు గా తీర్చిదిద్దాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాల ల్లో పని చేస్తున్న ఆయాలు, వంటవారు, సహాయ కులు, నైట్ వాచ్ మెన్లు, అంగ న్వాడి సహాయ కులలో గుర్తించి విద్యా భ్యాసం చేయాలన్నారు. ఇదే క్రమంలో విద్యావ ంతులైన వారిని వాలంటీర్ టీచర్లుగా నియమించాలన్నారు. ప్రతి వాలంటీర్ టీచర్ కు పదిమంది అభ్యాసకులను మ్యాపింగ్ చేసి ఉల్లాస్ యాప్ లో అప్లోడ్ చేయా లన్నారు. వయోజనులకు ప్రతిరోజు సాయంత్రం రెండు గంటల పాటు అక్షరాభ్యాసం చేయాలన్నారు. గ్రామా ల్లోని అంగన్వాడీ కేంద్రాలు, కమ్యూనిటీ కేంద్రాలలో విద్యా బాలన జరగాలన్నారు. టీచర్లుగా ఎంపిక చేసిన వాలంటీర్లకు జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమాలు జరపాల న్నారు. సామాజిక, ఆర్థిక డిజిటల్ అక్షరాస్యత పెంపొందించేలా అధికారులు సమ న్వయంతో కృషి చేయాలన్నారు.ఈ సమా వేశంలో వయోజన విద్య ఉపస ంచాలకులు బి జగన్ మోహన్ రెడ్డి, నోడల్ ఆఫీసర్ మధు సూదన్ రావు, డిపిఓ ప్రభాకర్, ఐసిడిఎస్ పిడి ఉమా, డి ఎల్ డి వో సువార్త, పర్యవేక్షకులు కె మనోరంజన్, ఏపిఎం బి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఉత్పత్తులు నేరుగా విక్రయాల కోసమే రైతు బజార్



**బాపట్ల, ఆగస్టు 22 (ఆంధ్రపత్రిక) :** రైతు ఉత్పత్తులు నేరుగా విక్రయించుకునే అవకాశం కల్పిస్తూ రైతు బజార్లను ప్రభుత్వం ప్రారంభిస్తున్నట్లు జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. బాపట్ల పట్టణంలోని ఎన్టీఆర్ కూరగాయల మార్కెట్ వద్ద మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రైతు బజార్ ను జిల్లా జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ కలిసి రిబ్బన్ కత్తిరించి మం గళవారం ప్రారంభించారు. రైతులకు మేలు కలిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా సంయుక్త కలెక్టర్ చెప్పారు. రైతు లు పండించుకున్న పంటలు నేరుగా రైతు బజార్లకు తెచ్చుకుని విక్రయించుకోవచ్చన్నారు.

రైతులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని, రైతుల ను ప్రజలు ఆదరించాలని కోరారు. రైతుల సమస్యలు పరి ష్కరించడానికి రైతు బజార్లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ తెలిపారు. రైతుల సంక్షేమం కోరుతూ ఇలాంటి చర్యలు చేపట్టిందన్నారు. ప్రజలకు తక్కువ ధరలో కూరగాయలు అందించడానికి ఇదొక చక్కని మార్గమన్నారు.

గత కొంతకాలంగా మూతపడిన రైతు బజార్లను ప్రభుత్వం పునఃప్రారంభిస్తుందని చెప్పారు. రైతు బజార్ వద్ద పార్కింగ్ సౌకర్యం కల్పించామన్నారు. రహదారిపై ఆక్రమణలు, ఆటం కాలు తొలగించామన్నారు. ప్రజలు సహకరించాలని, రైతులను ఆదుకోవాలని ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ శాఖ డి డి జాన్సీరాణి, మార్కెటి ంగ్ శాఖ ఏడి రమేష్ బాబు, ఆ శాఖ డీఈఇ పవన్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి, రైతు బజార్ పర్యవేక్షణ అధికారి జి. ఫణింద్ర, శివన్నారాయణ, తదితరులు పాల్గొన్నారు. అనంతరం జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ పుట్టినరోజు కావడంతో శాసన సభ్యులు నరేంద్ర వర్మ అప్పటికప్పుడే కేక్ తెప్పించి రైతు బజార్ ప్రారంభం అనంతరం పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. జిల్లా సంయుక్త కలెక్టర్ కేక్ కట్ చేయగా ఎమ్మెల్యే ఆయనకు తినిపించారు.

# ఎలాంటి అవినీతిని సహించం..

(మొదటిపేజీ తరువాయి)

నాదెండ్ల మనోహర్ అన్నారు. ఇవాళ ఆయన నెల్లూరులో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఇందులో ఎలాంటి అవినీతినీ సహించేది లేదని వార్నింగ్ ఇచ్చారు. అలాగే మహిళలపై జరిగే అరాచకాలను కూడా సహించేది లేదని చెప్పారు.గంజాయి, మాదక ద్రవ్యాల నిర్మూలనపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నామని నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఒక బాధ్యత తీసుకుని ముందుకు వెళ్లేలా సమన్వయంతో పనిచేస్తామని, రైతాంగానికి, గ్రామీణ ప్రాంతాల వారికి మేలు చేకూరేలా పల్లె పండుగ కార్యక్రమాలు చేపడతామని అన్నారు.వ్యవస్థపై నమ్మకం కలిగేలా శాంతి భద్రతల పర్యవేక్షణకు ఆదేశం ఇచ్చామని, ప్రాధాన్యం ప్రకారం జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణ ఉంటుందని నాదెండ్ల మనోహర్ చెప్పారు. దీపావళి తర్వాత అభివృద్ధి కార్యక్రమాల కోసం ప్రత్యేక ప్రణాళిక రూపకల్పన చేస్తామని, అంకిత భావంతో పనిచేసి కూటమి ప్రభుత్వంపై విశ్వాసం పెంచుతామని అన్నారు. పార్టీల పరంగా నాయకులను సమన్వయం చేసుకుని పనిచేస్తామని, ఈ ఖరీఫ్ సీజన్ నుంచి రైతులు దగ్గరలోని ఏ రైస్ మిల్లుకు అయినా ధాన్యం తీసుకెళ్లొచ్చని నాదెండ్ల మనోహర్ చెప్పారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా తీవ్రమైన నేరమని, కాకినాడ పోర్టులో 27వేల మెట్రిక్ టన్నుల బియ్యం సీజ్ చేశామని అన్నారు.

# విజయవాడ మెట్రోను అమరావతికి అనుసంధానించాలి

(మొదటిపేజీ తరువాయి)

త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. విజయవాడ మెట్రోను అమరావతికి అనుసంధానం చేయాలని మంత్రి నారాయణ ప్రతిపాదించారు. ఇప్పటికే దీనికి సంబంధించి ప్రతిపాదనలు పంపినట్టు కేంద్రమంత్రి ఖట్టర్ దృష్టికి తెచ్చారు. అమృత్ పథకం అమలుపై కూడా కీలక చర్చ జరిగింది. మెట్రో ప్రాజెక్టులపై తదుపరి చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఖట్టర్ చెప్పినట్టు సమాచారం.గత తెదేపా ప్రభుత్వంలో విజయవాడ మెట్రో ప్రాజెక్టు టెండర్ల వరకు వెళ్లింది. తర్వాత ప్రభుత్వం మాందంతో మెట్రో ప్రాజెక్టును పక్కన పెట్టేశారు. భూసేకరణనూ గత ప్రభుత్వం ఉపసంహరించింది. తాజాగా కూటమి ప్రభుత్వ రాకతో మెట్రో ఎండీగా ఎన్‌పీ రామకృష్ణారెడ్డిని నియమించారు. విజయవాడలో లైట్ మెట్రోకు మళ్లీ ప్రతిపాదిస్తున్నారు. పీఎన్‌బీఎస్ నుంచి ఒక కారిడార్ ఏలూరు రోడ్డులో, మరో కారిడార్ బందరు రోడ్డులో రానుంది. ప్రస్తుతం సుదీర్ఘ పైవంతెన ఎన్‌హెచ్‌ఏఐ నిర్మించనుంది. మెట్రో లైనుకు ఆటంకం లేకుండా ఆదిలోనే చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించారు.

# గతంలో అనేక దాడులు

(మొదటిపేజీ తరువాయి)

హోం మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. వైసీపీ నాయ కులకు తాము సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని.. ప్రజలకే తాము జవాబు దారితనంగా ఉంటామని అన్నారు. జగన్ ప్రభుత్వంలో పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. ఏపీలో ఎక్కడ కూడా సీ.సీ కెమెరాలు పని చేయడం లేదని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు..మంగళవారం టీడీపీ కార్యాయలంలో హోం మంత్రి వంగలపూడి అనిత మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అనిత మీడియాతో మాట్లాడుతూ... పోలీసు వ్యవస్థనును గాడిలో పెట్టడానికి వందల కోట్లు ఖర్చు చేశామని వివరించారు. గంజాయి పండించి వైసీపీ నాయ కులు అక్రమాలకు పాల్పడ్డారని విమర్శలు చేశారు. ఐదేళ్లలో జరిగిన దాడులు, అత్యాచారాలు, హత్యలపై మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. జగన్‌కు అస్సలు స్పెషల్ కోర్టు అంటే తెలుసా అని ప్రశ్నించారు. గతంలో నేరం జరిగితే 6 నెలలు దాటినా నిందితులు దొరికేవారు కాదని అన్నారు. ఇప్పుడు ఘటన జరిగిన 24 గంటల్లో నిందితులను పట్టుకుంటున్నామని తెలిపారు. గతంలో మహిళపై అఘాయిత్యాలు జరిగితే జగన్ ఎందుకు పరామర్శించలేదని హోం మంత్రి వంగలపూడి అనిత అడిగారు.

# వాట్సప్ ద్వారానే పౌర సేవలు

(మొదటిపేజీ తరువాయి)

మెటాతో ఎంవోయూ చారిత్రాత్మక మైలురాయిగా అభివర్ణించారు. "విద్యా ర్థులు, నిరుద్యోగులు వివిధ సర్టిఫికెట్ల కోసం పడుతున్న కష్టాలు యువగళం పాదయాత్ర సందర్భంగా ప్రత్యక్షంగా చూశా. మొబైల్ ద్వారానే ఆయా సర్టిఫికెట్లు అందిస్తామని పాదయాత్రలో హామీ ఇచ్చా. ఇచ్చిన హామీ మేరకు వాట్సప్ ద్వారానే వివిధ రకాల సర్టిఫికెట్లు, పౌరసేవలు అందించేలా మెటాతో ఒప్పందం చేసుకున్నాం. రానున్న రోజుల్లో మరిన్ని సేవలు ఆన్‌లైన్‌లో అతి సులువుగా, పారదర్శకంగా, అతి వేగంగా పొందే ఏర్పాట్లు చేస్తాం" అని మంత్రి లోకేశ్ తెలిపారు.ఇండియామెటాలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ సేవలను వినియోగించుకుని వాట్సప్ ద్వారా ఏపీ ప్రజలకు పౌర సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని మెటా ఇండియా వైస్ ప్రెసిడెంట్ సంధ్యా దేవనాథన్ తెలిపారు. ప్రజలు తమకు కావాల్సిన సేవలు పొందేందుకు వీలుగా ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, వాట్సప్ అప్లికేషన్ ప్రోగ్రామింగ్ ఇంటర్ ఫేస్ ఉంటుందన్నారు. డిజిటల్ టెక్నాలజీని వాడుకుని ఏపీ ప్రభుత్వం ద్వారా ప్రజలకు మరిన్ని ఉత్తమ సేవలు అందించగలమని ఆశాభావం వ్యక్తం చేశారు. దిల్లీలోని 1 జన్‌పథ్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో మెటా సంస్థ ప్రతినిధులు రవిగార్గ్, నటాషా, ఆర్టీజీఎస్ సీఈవో దినేశ్, ఐఏఎస్ అధికారి పాల్గొన్నారు.

# డిస్టిలరీల్లో సీఐడీ సోదాలు

**అమరావతి,అక్టోబరు 22(ఆంధ్రపత్రిక):** ఏపీలో పలుచోట్ల డిస్టిలరీల్లో సీఐడీ అధికారులు తనిఖీలు చేపట్టారు. తిరుపతి జిల్లా రేణిగుంట మండలం కరకంబాడి సమీపంలో ఉన్న ఎస్వీఆర్ డిస్టిలరీస్ పై దాడులు నిర్వహించారు. అనకాపల్లి జిల్లా కశింకోట మండలంలోని విశాఖ, జీఎస్పీ డిస్టిలరీస్లో తనిఖీలు చేపట్టారు. ప్రకాశం జిల్లా సింగారయకొండ మండలం పాత సింగరాయకొండ పరిధిలోని పెరల్ డిస్టిలరీని అధికారులు తనిఖీలు చేశారు. ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం గండేపల్లి సెంటనీ బయోటెక్ కర్మాగారంలో మద్యం బాటిలింగ్ యూనిట్లో సీఐడీ అధికారులు సోదాలు నిర్వహించారు.మరోవైపు నంద్యాలలో ఎస్పీవై అగ్రో ఇండస్ట్రీస్ ను సీఐడీ అధికారులు పరిశీలించారు. సంస్థపై పలు ఆరోపణలు రావడంతో సీఐడీ అదనపు ఎస్పీ హుస్సేన్ పీర ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. సుమారు 30 మంది అధికారులు పాల్గొన్నారు. కడప శివారులోని ఈగల్ డిస్టిలరీ కేంద్రంలో సీఐడీ సోదాలు కొనసాగుతున్నాయి. తిరుపతి నుంచి వచ్చిన సీఐడీ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. ఏడాది నుంచి ఈ కేంద్రంలో ఎంత మొత్తంలో మద్యం తయారు చేశారనేదానిపై రికార్డులు పరిశీలిస్తున్నారు. చిత్తూరు జిల్లా కుప్పంలోని డిస్టిలరీ పరిశ్రమలో కూడా సీఐడీ సోదాలు కొనసాగుతున్నాయి.

# అనంతపురంలో నీటమునిగిన కాలనీలు

(మొదటిపేజీ తరువాయి)



ప్రవాహం పెరుగుతుండడంతో ప్రజలు ఇళ్లపైకి ఎక్కి సాయం కోసం ఎదురుచూస్తున్నారు. అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. బాధిత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు యంత్రాంగం తరలిస్తోంది. పండమేరుకు వరద పోటెత్తడంతో ఉప్పరపల్లి పంచాయతీ పరిధిలోని జగనన్న కాలనీ నీట మునిగింది.

**హైదరాబాద్-బెంగళూరు రహదారిపై నిలిచిన రాకపోకలు..**

కనగానపల్లి మండలంలోని ముక్తాపురం చెరువు అలుగు పారడంతో జాతీయ రహదారిపైకి వర్షపు నీరు చేరింది. దీంతో వాహనాలు నిలిచిపోయాయి. స్థానిక పెట్రోల్ బంక్లోకి నీరు చేరింది. కనగానపల్లి చెరువు కట్ట తెగి వరద పండమేరులోకి ఉధృతంగా ప్రవహిస్తోంది. పండమేరు వాగు ఉద్ధృతితో హైదరాబాద్ - బెంగళూరు జాతీయ రహదారిపై రాకపోకలు నిలిచిపోయాయి. నిన్న రాత్రి కురిసిన వర్షాలకు పుట్టపర్తి వద్ద చిత్రావతి నది ఉద్ధృతంగా ప్రవహిస్తోంది.

# అమిత్‌షాకు శుభాకాంక్షల వెల్లువ

(మొదటిపేజీ తరువాయి)

ఆయనకు పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తు న్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సహా పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయనను అభినందిస్తూ సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధాని మోడీ అమిత్ షా బంధం కారణంగా ప్రతి ఒక్కూ అభినందనలు తెలుపుతున్నారు. గుజరాత్‌కు చెందిన అమిత్ షా 1964 అక్టోబర్ 22న ముంబైలో జన్మించారు. అతను గుజరాతీ వ్యాపారి కుటుంబానికి చెందినవాడు. షా మెహసానాలో విద్యాభ్యాసం పూర్తి చేసిన తర్వాత బయోకెమిస్ట్రీ చదవ డానికి అహ్మదాబాద్ వచ్చాడు. షా ఇక్కడ నుండి బయోకెమిస్ట్రీలో డిగ్రీ పూర్తి చేసాడు. అతని వ్యాపారంలో తన తండ్రికి కూడా సహాయం చేశాడు. అహ్మదాబాద్‌లోని సహకార బ్యాంకుల్లో స్టాక్ బ్రోకర్‌గా కూడా పనిచేశాడు. అది 1995, గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో 182 స్థానాలకు గాను 121 స్థానాలను బీజేపీ గెలుచుకుంది. ఈ విజయంలో పార్టీ కార్యదర్శి నరేంద్ర మోదీ అవిశ్రాంత కృషికి ప్రతిఫలం లభించింది. సీనియర్ నేత కేశుభాయ్ పటేల్ ముఖ్యమంత్రి అయ్యారు. ముఖ్యమంత్రి పదవికి మరో పోటీదారు శంకర్ సింగ్ వాఘేలా ఈ నిర్ణయం నచ్చలేదు. ఎమ్మెల్యేల నుంచి భారీ మద్దతు ఉన్నప్పటికీ సీఎం, ఉప ముఖ్యమంత్రి కాలేకపోయారు. వాఘేలా తిరుగుబాటు చేశారు. పరిస్థితి చేయి దాటిపోవడంతో బీజేపీ కేంద్ర నాయకత్వం రంగంలోకి దిగింది. 1995లో నరేంద్రమోడీని గుజరాత్ నుంచి ఢిల్లీకి రీకాల్ చేయాలని నిర్ణయించుకున్నారు.

# ఏపిని డ్రోన్ హబ్‌గా రూపొందించాలి

(మొదటిపేజీ తరువాయి)

భారతీయులు చాలా సమర్థులని సీఎం కొనియాడారు. కొన్ని దేశాలు యుద్ధాల్లో డ్రోన్లు వాడుతున్నాయి. మేం మాత్రం అభివృద్ధికి ఉపయోగిస్తాం. శాంతిభద్రతల పరిరక్షణకు విని యోగిస్తాం. పోలీసుశాఖలో విస్తృతంగా ఉపయోగించేందుకు కృషి చేస్తాం. డ్రోన్లతో రౌడీషీటర్ల కదలికలపై నిఘా ఉంచి వారి కి చెక్ పెడతాం అని చంద్రబాబు తెలిపారు. 1995లో తొలిసారి సీఎం అయ్యాక హైదరాబాద్‌లో ఐటీ రంగం అభివృద్ధికి కృషి చేశానని.. ఆరోజుల్లోనే పీపీపీ పద్ధతిలో హైటెక్ సిటీని నిర్మించామన్నారు. అమెరికా వెళ్లి 15 రోజులపాటు అనేక సంస్థల ప్రతినిధులను కలిసినట్లు గుర్తు చేసుకున్నారు. నివాస అనుకూల నగరాల్లో దేశంలోనే బెస్ట్ సిటీ హైదరాబాద్ అని చెప్పారు. విదేశాల్లో ఉన్న మనదేశ ఐటీ నిపుణుల్లో 30 శాతం తెలుగువారే ఉన్నారని చెప్పారు. వ్యవసాయం, మౌలిక వసతుల రంగంలో వాటిది కీలకపాత్ర. నగరాల్లో ట్రాఫిక్ నియంత్రణకు వాడొచ్చు. భవిష్యత్తులో వైద్యరంగంలో పెనుమార్పులు రానున్నాయి. రోగులు ఇంటివద్దే ఉండి చికిత్స తీసుకోవచ్చని అన్నారు. ఎవ్వరయినా ఏపీకి రావాలంటే సరైన సదుపాయాలు లేవన్నారని, దాంతో తాము ఓపెన్ స్కై పాలసీ తీసుకువచ్చామన్నారు. 5వేల ఎకరాల భూమిని అక్వైర్ చేసి గ్రీన్ ఫీల్డ్ ఎయిర్ పోర్టులు నిర్మించామన్నారు. ఆ తరువాత ఒకదాని తరువాత మరోటి ముందుకు తీసుకువెళ్లామని, శంషాబాద్ ఎయిర్ పోర్టు కోసం సివిల్ ఏవియేషన్ మినిస్ట్రీతో 32 సార్లు సమావేశం అయ్యామన్నారు. ఇప్పుడు చెపుతన్నా.. హైదారాబాద్ ఇండియాలో చాలా బెస్ట్ సిటీ అని అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ ఇండియా బ్రాండ్ ను ప్రమోట్ చేశారని, డిజిటల్ కరెన్సి విషయంలో రిపోర్టు ఇవ్వాలని ప్రధాని అడిగితే ఇచ్చామని చెప్పారు. ఇప్పుడు అత్యధికంగా డిజిటల్ కరెన్సి వాడుతున్న దేశం ఇండియా అని తెలిపారు. భవిష్యత్తులో డేటా ఆస్తిగా మారుతుందని, మీా దగ్గర డేటా ఉంటే ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వాడి అద్భుతాలు చెయ్యొచ్చునని సీఎం చంద్రబాబు అన్నారు. డ్రోన్ లకు ప్రోగ్రాం ఇచ్చి ఇన్ఫర్మేషన్ తెప్పించుకోవచ్చునని, వరదల సమయంలో ఆహారాన్ని ఫుడ్ సప్లైకి వాడామని చెప్పారు. లక్షా 50 వేల మందికి డ్రోన్ ద్వారా ఆహారం అందించామన్నారు. సిటీలో ఎంత చెత్త పేరుకుపోయిందో డ్రోన్ లు పంపి తెలుసుకున్నామన్నారు. దీంతో ఆ చెత్తను వెంటనే ఎత్తేశామని, రేపు ఇదే డ్రోన్ ఓ గేమ్ చేంజర్ అవుతందని ఆయన పేర్కొన్నారు. దీన్ని వ్యవసాయం, మౌలిక సధుపాయాలు విషయంలో వాడడం ద్వారా అద్భుతాలు సాధించొచ్చునని అన్నారు. వాటిని ట్రాఫిక్ వైలేషన్, డ్రంకన్ వైలేషన్‌లు జరగకుండా చూస్తున్నామని, భవిష్యత్తులో తప్పుచేసి వారిని పట్టుకోవడానికి డ్రోన్‌లు వాడుతామని చెప్పారు. భవిష్యత్తు ఎలా ఉండబోతోందో మీకు చెప్పదల్చుకున్నానని.. డ్రోన్ తయారీ దారులకు ఈ సదస్సు ద్వారా ఓ అవకాశం వస్తుందన్నారు. ఇప్పుడు కొన్ని దేశాలు డ్రోన్ లను యుద్ధాలకోసం వాడుతున్నారని.. తాను మాత్రం డ్రోన్ ద్వారా డెవలెప్‌మెంట్ చేస్తానని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. డ్రోన్ సాంకేతికత, పరిశోధన, ఉత్పత్తి, శిక్షణ రంగాల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దేలా ప్రభుత్వం రెండురోజుల పాటు డ్రోన్ సమ్మిట్ నిర్వహించ నుంది. సమ్మిట్‌లో భాగంగా దేశంలోనే తొలిసారిగా 5,500 డ్రోన్లతో ప్రత్యేక షో నిర్వహిస్తున్నట్లు వెల్లడించింది. సదస్సులో ప్రభుత్వం ముసాయిదా డ్రోన్ పాలసీని వెల్లడించటంతో పాటు అవగాహనా ఒప్పం దాలు చేసుకోనుంది.ఈ జాతీయ సదస్సుకు ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యారు. నిర్వాహకులు సీఎంకు డ్రోన్లతో స్వాగతం పలికారు. డ్రోన్ సమ్మిట్‌లో సీఎం చంద్రబాబుతోపాటు పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు, పలువురు రాష్ట్ర మంత్రులు, వివిధ రాష్ట్రాల ప్రతినిధులు పాల్గొన్నారు. సాయంత్రం 6 నుంచి 8 గంటల వరకు విజయవాడ కృష్ణానది ఒడ్డున బెర్మ్ పార్కు వద్ద సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, 5 వేల డ్రోన్లతో దేశంలోనే అతిపెద్ద డ్రోన్ షోతో పాటు లేజర్ షో తదితర కార్యక్రమాలు ఉంటాయి. ఈ సదస్సుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన 400 మంది వక్తలు, ప్రతినిధులు పాల్గొంటారు. వెయ్యి మంది వివిధ విద్యాసంస్థల ప్రతినిధులు, విద్యార్థులు, నిపుణులు వస్తారు. డ్రోన్ల తయారీ, వ్యవసాయ లాజిస్టిక్స్, పర్యావరణ పర్యవేక్షణ, విపత్తుల నిర్వహణ, ఆరోగ్యం తదితర రంగాల్లో డ్రోన్ల వినియోగంపై 9 చర్చా సెషన్లు ఉంటాయి. డ్రోన్ల సాంకేతికత వినియోగంపై కీలకమైన నాలుగు ప్రజెంటేషన్లు, ప్రత్యేక ఇంటరాక్టివ్ సెషన్ ఉంటాయి. వేదిక వద్ద దేశవ్యాప్తంగా డ్రోన్ తయారీదారుల ఉత్పత్తులకు సంబంధించిన 40 ప్రదర్శనశాలలు ఏర్పాటు చేశారు. సదస్సులో తొమ్మిది ప్యానల్ డిస్కషన్లు, 50 స్టాళ్లలో డ్రోన్ల ప్రదర్శన, రాష్ట్ర ముసాయిదా డ్రోన్ పాలసీ పత్రం ఆవిష్కరణ తదితర కార్యక్రమాలు ఉంటాయి. డ్రోన్ల రంగంలో రాష్ట్రాల్లో దేశంలోనే మొదటి స్థానానికి చేర్చేందుకు ఈ సదస్సు తొలి అడుగుగా మారుతుందని ప్రభుత్వం భావిస్తోంది. పౌర విమానయాన శాఖ, డీఎఫ్ఐ, సీఐఐ భాగస్వామ్యంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నారు. ఈజ్‌ఆఫ్ లివింగ్, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తమ ప్రభుత్వ విధానమని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ వివరించారు. పెరుగుతున్న డ్రోన్ల వినియోగాన్ని అందిపుచ్చుకునేందుకు సిద్ధంగా ఉన్నామని.. యువ పారిశ్రామిక వేత్తలు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు.




# రష్యా పర్యటనలో ప్రధాని మోదీ

(మొదటిపేజీ తరువాయి)

ఇత ర దేశాధినేతలతో ప్రధాని సమావేశం కానున్న ట్లు సమాచారం.రష్యాకు చేరుకున్న అనంతరం ప్రధాని మోదీకి అక్కడ లభించిన సాదర స్వాగతంపై ఆయన సంతోషం వ్యక్తంచేశారు. "బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం కోసం అందమైన కజాన్ నగరాన్ని సందర్శించినందుకు సంతోషిస్తున్నాను. రష్యాతో భారతదేశానికి చారిత్రాత్మక సంబంధాలు ఉన్నాయి. ఈ ప్రాంతంలో కొత్త భారత రాయబార కార్యాలయాన్ని ప్రారంభించడం వల్ల ఆ సంబంధాలు మరింత బలోపేతం అవుతాయి" అని ప్రధాని నరేంద్ర మోదీ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు.బ్రిక్స్' కూటమి 16వ శిఖరాగ్ర సదస్సు ప్రారంభమైంది. 'ప్రపంచాభివృద్ధి, భద్రత కోసం బహుళపక్షవాదాన్ని బలోపేతం చేయడం' ఈ ఏడాది సదస్సు ప్రధాన నినాదం. ఇందులో ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు జిన్ పింగ్, ఇతర నేతలు పాల్గొంటారు. బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికాతో బ్రిక్స్ కూటమి ఏర్పాటైంది. ఇప్పుడు దాన్ని విస్తరించి ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యూఏఈలకూ సభ్యత్వం ఇచ్చారు. కూటమి విస్తరణ తర్వాత ఇదే తొలి శిఖరాగ్ర సదస్సు. ప్రధాని మోదీ రష్యా పర్యటన చేపట్టడం ఈ ఏడాదిలో ఇది రెండోసారి.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల రష్యా పర్యటనకు బయల్దేరారు. రష్యాలోని కజాన్‌లో 16వ బ్రిక్స్ సమ్మిట్‌లో మోదీ పాల్గొంటారు. ఈ పర్యటనలో ప్రధాని బ్రిక్స్ సభ్య దేశాల అధినేతలతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. బ్రిక్స్ ప్రారంభించిన కార్యక్రమాల పురోగతిని అంచనా వేయడంతోపాటు.. ప్రపంచా భివృద్ధి, భద్రతపై చర్చిస్తారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఇందులో పాల్గొంటారు. బ్రిక్స్‌కు భారత్ అధిక ప్రాధాన్యం ఇస్తోందని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ఈ బ్రిక్స్ సదస్సులో పలువురు నేతలను కలుసుకుంటానని చెప్పారాయన. పలు అంశాలపై విస్తృతంగా చర్చ జరుగుతుందని మోదీ ట్వీట్‌లో తెలిపారు. ఈ పర్యటనలో ప్రధాని మోదీ బ్రిక్స్ సభ్య దేశాల అధినేతలతో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ తో ప్రత్యేకంగా భేటీ కానున్నారు. అంతేకాకుండా విడివిడిగా కూడా పలువురు నేతలను కలవనున్నట్లు తెలుస్తోంది.. ఈ సమ్మిట్‌లో యుద్ధం సహా పలు కీలక అంశాలపై కూడా చర్చించనున్నట్లు తెలుస్తోంది. బ్రిక్స్ ప్రారంభించిన కార్యక్రమాల పురో గతిని అంచనా వేయడంతోపాటు.. ప్రపంచాభివృద్ధి, ఆర్థిక వృద్ధి, భద్రతపై చర్చించనున్నారు. ఈ క్రమంలో ప్రధాని మోదీ ప్రసంగంపై ఉత్కంఠ నెలకొంది. ప్రధాని మోదీ నాలుగు నెలల్లో రష్యా పర్యటనకు వెళ్లడం ఇది రెండోసారి. ఈ ఏడాది జులైలో మోదీ రష్యాలో పర్యటించారు. యుక్రెయిన్‌పై రష్యా దాడి తరువాత మాస్కోలో ప్రధాని తొలిసారి పర్యటించారు. రష్యాలోని భారత సంతతి ప్రజలతో ముఖాముఖిలో పాల్గొన్నారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆహ్వానం మేరకు కజాన్ వేదికగా జరిగే 16వ బ్రిక్స్ సమ్మిట్‌లో మోదీ పాల్గొంటున్నారు.2006లో బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా దేశాలు బ్రిక్ గ్రూపును ప్రారంభించాయి. 2010లో దక్షిణాఫ్రికా చేరిన తరువాత అది బ్రిక్స్‌గా మారింది. ఈ ఏడాది జనవరిలో ఈజిప్ట్, ఇథియోపియా, ఇరాన్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాలు కూడా చేరాయి. దీంతో బ్రిక్స్ గ్రూపులో ఉన్న దేశాల సంఖ్య పదికి చేరింది.

# విమానాలకు బాంబు బెదిరింపులు..

(మొదటిపేజీ తరువాయి)

అందాయి. వీటిపై విమానయాన సంస్థలు ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా.. ఆగడం లేదు.తాజాగా మంగళవారం మరో 10 విమానాలకు బాంబు బెదిరింపులు వచ్చినట్లుగా ఇండిగో ఎయిర్‌లైన్స్ అధికారులు వెల్లడించారు. ప్రధానంగా అంతర్జాతీయ మార్గాల్లో ఈ బెదిరింపులు వచ్చినట్లు పేర్కొన్నారు. ఈ బెదిరింపులు జెడ్డా, ఇస్తాంబుల్, రియాద్ వంటి ప్రధాన గమ్యస్థానాలకు వెళ్లే విమానాలను లక్ష్యంగా చేసుకుని వచ్చినట్లు తెలిపారు. అయితే వెంటనే అప్రమత్తమైన అధికారులు భద్రతా ప్రోటోకాల్‌లను అనుసరించింది, ప్రయాణీకులందరినీ సురక్షితంగా దింపి,తనిఖీలు నిర్వహించినట్లు తెలి పారు. మంగళూరు నుంచి ముంబైకి వెళ్లే విమానం, అహ్మదాబాద్ నుంచి జెద్దాకు వెళ్లే విమానం, లక్నో నుంచి పుణె, హైదరాబాద్ నుంచి జెడ్డా, ఇస్తాంబుల్ నుంచి ముంబై, ఢిల్లీ నుంచి దమ్మాం, బెంగళూరు నుంచి జెడ్డా, ఇస్తాంబుల్ నుంచి ఢిల్లీ, కోజికోడ్ నుంచి జెడ్డా, ఢిల్లీ నుంచి జెడ్డా వెళ్లే విమానాలకు ఈ బెదిరింపులు అందినట్లు అధికారులు తెలిపారు. తమ ప్రయాణీకులకు కలిగిన అసౌకర్యానికి విచారం వ్యక్తం చేస్తూ... వారి భద్రతకు అత్యధిక ప్రాధాన్యతకు హామీ ఇస్తున్నట్లు పేర్కొన్నారు.

# సవాళ్ల సమయంలోనూ అభివృద్ధి బాట

(మొదటిపేజీ తరువాయి)

ఉందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. వస్తు, సేవల విభాగంలో అనేక దేశాలకు భారత్ కీలక భాగస్వామిగా మారాలని భావిస్తోందన్నారు. కొలంబియా యూనివర్సిటీలో నిర్వహించిన ఓ సదస్సులో పాల్గొన్న మంత్రి ఉపాధి కల్పన, ఆర్థిక వృద్ధి తదితర అంశాలపై మాట్లాడారు. దేశీయంగా సమర్థతను పెంచుకోవడంతో పాటు.. బయటి నుంచి వచ్చే సవాళ్లను తట్టుకొనేలా ఆర్థిక వ్యవస్థను తీర్చిదిద్దాలని భావిస్తున్నట్లు సీతారామన్ చెప్పారు. భారత్‌లోని పెట్టుబడి అవకాశాలను ఆమె ప్రస్తావించారు. ఉపాధి కల్పనే దేశం ముందున్న అతిపెద్ద సవాలన్నారు. 'చాలా మంది యువత డిగ్రీ పట్టాలతో బయటకు వస్తున్నారు. కానీ, తమకున్న అర్హతకు, సాధించిన ఉద్యోగానికి మధ్య వ్యత్యాసం ఉందని వారు భావిస్తున్నారు. ఈ లోటును భర్తీ చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. కృత్రిమ మేధ వంటి సాంకేతికతల్లో నైపుణ్యాన్ని అందించేందుకు యువతను సన్నద్ధం చేస్తోంది' అని ఆర్థిక మంత్రి అన్నారు. యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ గురించి ఆర్థిక మంత్రి ప్రస్తావించారు. భారత్ ప్లాస్టిక్ కార్డుల నుంచి క్యూఆర్ కోడ్‌కు వేగంగా మారినట్లు ఆమె తెలిపారు. చిరు దుకాణాలు, కూరగాయల కోసం కూడా




దీనిని వినియోగిస్తున్నామన్నారు. ఫలితంగా చెల్లింపులు మరింత పారదర్శకంగా మారాయని, నగదుపై ఆధారపడటం తగ్గిందన్నారు. థర్మల్ పవర్ ప్రాజెక్ట్ నుంచి సౌరశక్తి వంటి పునరుత్పాదక ఇంధనం వైపు వేగంగా మారుతోందన్నారు.

# బంగాళాఖాతంలో బలపడిన అల్పపీడనం

(మొదటిపేజీ తరువాయి)

రెండు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది.తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ.. పారాదీప్ (ఒడిశా)కి ఆగేయంగా 700కి.మీ, సాగర్ ద్వీపానికి (పశ్చిమబెంగాల్) దక్షిణ ఆగేయంగా 750 కి.మీ, ఖేపుపరా (బంగ్లాదేశ్) ఆగేయంగా 730 కి.మీ దూరంలో కేంద్రీకృతమైంది. శుక్రవారం ఉదయం పూరీ సాగర్ ద్వీపం మధ్య తీరాన్ని దాటే అవకాశం ఉందని ఐఎండి అంచనావేసింది. తుఫాను ప్రభావంతో ఒడిశా, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల వెంబడి గంటకు 60 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని, గురువారం రాత్రి నుండి శుక్రవారం ఉదయం వరకు 100 -110 కి.మీ వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని అంచనా వేసింది.ఒడిశాలోని పూరి, కుర్ధా, గంజామ్, జగత్సింగ్‌పూర్ జిల్లాలకు రెడ్ అలెర్ట్ జారీ చేసింది. దానా తుఫాను ప్రభావంతో మెరుపులతో కూడిన భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. 14 ప్రభావిత జిల్లాల్లోని విద్యాసంస్థలకు అక్టోబర్ 23 నుండి 25 వరకు మూసివేయాలని ఒడిశా ప్రభుత్వం ఆదేశించింది. అదేవిధంగా పశ్చిమబెంగాల్‌లోని పుర్బా, పశ్చిమ మేదినీపూర్, నార్త్ 24 పరగణాలు, సౌత్ 24 పరగణాల జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని హెచ్చరించింది.దానా తుఫాను ప్రభావంతో తమిళనాడులోని రామేశ్వరంలో మంగళవారం తెల్లవారు జామునుండి భారీ వర్షం కురుస్తోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో నగరమంతా జలమయమైంది. బుధవారంకానీ, గురువారంకానీ ఇది తీవ్ర తుపానుగా మారుతుందని, గురువారం అర్ధరాత్రికి లేదంటే శుక్రవారం తెల్లవారుజామున ఒడిసాలోని పూరీ, పశ్చిమబెంగాల్ లోని సాగర్ ద్వీపం మధ్య తీరం దాటొచ్చని వాతావరణ కేంద్రం అంచనా వేస్తోంది. ఒకవేళ ఇది తీవ్ర తుపానుగా మారితే దానా అనే పేరు పెట్టడానికి అధికారులు సిద్ధం చేశారు. పశ్చిమబెంగాల్, ఒడిసాతోపాటు ఏపీలోని ఉమ్మడి జిల్లాలైన విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని, మత్స్యకారులెవరూ వేటకు వెళ్లొద్దని, తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.

# నేడు వయనాడ్‌లో ప్రియాంక నామినేషన్

**తిరువనంతపురం,అక్టోబర్ 22 :** కేరళ లోని వయనాడ్ లోక్‌సభ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా తొలిసారి ఎన్నికల బరిలోకి దిగుతున్న ప్రియాంక గాంధీ బుధవారం నామినేషన్ దాఖలు చేయనున్నారు. 23వ తేదీ బుధవారంనాడు ఆమె నామినేషన్ వేయనున్నట్టు పార్టీ వర్గాల సమాచారం ఇచ్చాయి. ప్రియాంక నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, పార్టీ మాజీ అధ్యక్షులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ హాజరవుతున్నారు. మధ్యాహ్నం 11 గంటలకు కల్పెట్ట న్యూ బస్టాండ్ నుంచి రాహుల్, ప్రియాంక కలిసి రోడ్‌షోలో పాల్గొంటారు. అక్కడి నుంచి నేరుగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి చేరుకుంటారు. మధ్యాహ్నం12 గంటలకు ప్రియాంక నామినేషన్ వేస్తారు. ఐదేళ్లుగా పార్టీ క్రియాశీలక రాజకీయాల్లో ఉంటున్న ప్రియాంకగాంధీ తొలిసారి ఎన్నికల పోటీలోకి దిగుతున్నారు. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో రెండు చోట్ల గెలిచిన రాహుల్ గాంధీ వయనాడ్ నియోజకవర్గాన్ని వదులుకోవడం అక్కడ ఉపఎన్నిక అనివార్యమైంది. గత వారంలో రెండు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలతో పాటు పలు రాష్ట్రాల్లోని అసెంబ్లీ స్థానాలు, లోక్‌సభ స్థానాలకు ఉపఎన్నికలను ఈసీ ప్రకటించింది. ఆ వెంటనే వయనాడ్ నుంచి ప్రియాంకగాంధీని తమ అభ్యర్థిగా కాంగ్రెస్ ప్రకటించింది. నవంబర్ 13న వయనాడ్ లోక్‌సభకు ఎన్నిక జరుగనుండగా, నవంబర్ 23న ఫలితాలు వెలువడతాయి. కాగా, వయనాడ్‌లో ప్రియాంక గాంధీకి పోటీగా నవ్య హరిదాస్‌ను బీజేపీ పోటీలోకి దింపింది. బీజేపీలో డైనమిక్ నేతగా నవ్య హరిదాస్‌కు పేరుంది. వృత్తిరీత్యా మెకానికల్ ఇంజనీర్ అయిన ఆమె 2007 బీటెక్ పూర్తి చేశారు. కోజికోడ్ కార్పొరేషన్ కౌన్సిలర్‌గా, బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కూడా నవ్యహరిదాస్ సేవలందించారు.ఇదిలావుంటే మంగళవారం ఢిల్లీలోని తన నివాసం నుంచి రాహుల్ సోదరిత ప్రియాంకతో కలసి వాయనాడ్‌కు బయలుదేరారు. బుధవారం వాయనాడ్ లోక్‌సభ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రియాంకాగాంధీ వాద్రా నామినేషన్ వేయనున్నారు. ఈ నేపథ్యంలో సోదరితో కలిసి రాహుల్‌గాంధీ వాయనాడ్‌కు బయలుదేరారు. రాత్రికి అక్కడే బస చేసి రేపు నామినేషన్ దాఖలు చేయనున్నారు. తాను రాజీనామా చేసినా తాను ఇక్కడి ప్రజలకు దూరం కాబోనని, ఇక్కడి నుంచి తన సోదరిని బరిలో దించుతామని చెప్పారు. ఈ నేపథ్యంలోనే ఇటీవల కాంగ్రెస్ హైకమాండ్ ప్రియాంకా గాంధీని వాయనాడ్ లోక్‌సభ అభ్యర్థిగా ప్రకటించింది. ఇదిలావుంటే ప్రియాంక నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు తెలంగాణ సిఎం రేవంత రెడ్డి మంగళవారం సాయంత్రం కేరళకు బయలుదేరారు. బుధవారం నామినేషన్ కార్యక్రమంలో పాల్గొంటారు. తిరిగి ఆయన బుధవారం హైదరాబాద్ చేరుకుంటారు.

# శాంతిభద్రతలపై వివేకంతో ఆలోచించండి: కేటీఆర్

**హైదరాబాద్,అక్టోబరు 22 (ఆంధ్రపత్రిక):** రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడే విషయంలో ఇకనైనా ప్రభుత్వ పెద్దలు వివేకంతో ఆలోచిం చాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పోలీసు ఉన్నతాధికారులకు పూర్తి స్వేచ్ఛనివ్వాలని సూచించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపు తప్పడంపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అసహనం వ్యక్తం చేసిన నేపథ్యంలో కేటీఆర్ ట్విట్టర్ (ఎక్స్) వేదికగా స్పందించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపు తప్పాయని కొన్ని నెలల నుంచి జనం ఆందోళన వ్యక్తం చేస్తూనే ఉన్నారని కేటీఆర్ తెలిపారు. ఇప్పుడు అదే విషయాన్ని స్వయంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కూడా ఆవేదనతో చెబుతున్నారని పేర్కొన్నారు.











ఆంధ్రపత్రిక ఫొటోలు:
సి.హెచ్.విజయభాస్కర్



## విజయవాడ పున్నమి ఘాట్ వద్ద డ్రోన్ షో

## తొలిసారిగా 5,500 డ్రోన్లతో అతిపెద్ద డ్రోన్ షో

### హాజరైన సీఎం చంద్రబాబు

### భారీగా తరలివచ్చిన సందర్శకులు



డ్రోన్ షోతోపాటు లేజర్ షో, సాంస్కృతిక కార్యక్రమాలు







డ్రోన్ షో, లేజర్ షోను వీక్షిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు..




# డ్రోన్ హబ్‌గా ఏపీ

- ముందు చూపు గల నాయకుడు సీఎం చంద్రబాబు
- భవిష్యత్ గురించే ఆయన ఆలోచనలు
- 1995లోనే విజన్ 20 గురించి చెప్పారు
- ఆనాడు బాబు కృషి వల్లనే హైదరాబాద్ అభివృద్ధి
- ఇవాళ డ్రోన్ టెక్నాలజీ గురించి ఆలోచన చేస్తున్నారు
- టెక్నాలజీ అభివృద్ధిపై బాబు ఎప్పుడూ విజినరీయే
- డ్రోన్ సమ్మిట్‌లో కేంద్రమంత్రి రామ్మోహన్ పొగడ్తలు

**అమరావతి, అక్టోబర్ 22 (ఆంధ్రపత్రిక):** సీఎం చంద్రబాబు ఎప్పుడూ కొత్త కొత్త ఆలోచనలు చేస్తుంటారని, భవిష్యత్ ఎలా ఉంటుందో ముందే ఊహిస్తారని డ్రోన్ సమ్మిట్ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. యువతతో పోటీపడి ఆయన పనిచేస్తుంటారు. నూతన సాంకేతికత వినియోగంపై చర్చలు జరుపుతుంటారు.దేశాభివృద్ధికి ఎప్పుడూ ఆలోచనలు చేస్తున్న వ్యక్తి ప్రధాని నరేంద్ర మోదీ. ప్రపంచంలోని అన్ని దేశాలు భారత్ సాధిస్తున్న అభివృద్ధిని పరిశీలిస్తున్నాయి. దేశంలో 74 ఎయిర్ పోర్టుల నుంచి గత పదేళ్లలో 157కు పెరిగాయి. వచ్చే 20 ఏళ్లలో 200కు పైగా ఎయిర్‌పోర్టులు వస్తాయి. విమానాల్లో ప్రయా ణికుల సంఖ్య పెరుగుతోందని అన్నారు. దేశంలో మొదటిసారి డ్రోన్ సమ్మిట్ ఢిల్లీ బయట జరుగుతోందని రామ్మోహన్ నాయుడు అన్నారు. నేను మంత్రిని అయ్యాక చాలా మంది ముఖ్యమంత్రులు ఎయిర్‌పోర్టులు, హెలిపోర్టుల గురించి అడిగారు. అయితే ఏపీ ముఖ్యమంత్రి మాత్రం ఎయిర్ పోర్టులతో పాటు కనెక్టివిటీ, డ్రోన్‌ల ప్రాధాన్యం గురించి మాట్లాడారని తెలిపారు. అయితే చంద్రబాబు మాత్రం అందుకు భిన్నమని అంటూ పొగడ్తలతో ముంచెత్తారు. అందుకు డ్రోన్ సమ్మిట్ ఏర్పాటే నిదర్శనమని అన్నారు. ఇండియాలోనే కాదు ప్రపంచానికే ఏపీ డ్రోన్ హబ్‌గా మారాలని కోరుతున్నానని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

అన్నప్రసాద కేంద్రంలో అదనపు ఈవో

# ఆకస్మిక తనిఖీలు



**తిరుమల,అక్టోబరు 21 (ఆంధ్రపత్రిక):** తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి మంగళవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా భోజనం రుచి, నాణ్యత గురించి భక్తుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. అనంతరం భక్తులతో కలిసి ఆయన సహపంక్తి భోజనం చేశారు. భోజనం రుచి, నాణ్యత చాలా బాగుందని భక్తులు అదనపు ఈవో వద్ద ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో రాజేంద్ర, స్పెషల్ క్యాటరింగ్ అధికారి శాస్త్రి పాల్గొన్నారు.

## కంచి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి స్వామి ఆశీర్వచనం తీసుకున్న టీటీడీ ఈవో



**తిరుమల,అక్టోబరు 22 (ఆంధ్రపత్రిక):** టిటిడి ఈవో జె.శ్యామలరావు మంగళవారం సాయంత్రం కంచి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి స్వామివారి ఆశీస్సులు పొందారు. తిరుపతిలోని వినాయక నగర్ క్వార్టర్స్ వద్ద ఉన్న కంచి మఠాన్ని ఈవో సందర్శించారు. సమాజ శ్రేయస్సు కోసం టిటిడి చేపట్టాల్సిన పలు ధార్మిక కార్యక్రమాలపై స్వామి వారు పలు సూచనలు చేశారు. ఈవో వెంట అన్నమాచార్య ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ విభీషణ శర్మ, అధికారులు ఉన్నారు.





# వంగవీటి రాధాకు లోకేశ్ పరామర్శ

**అమరావతి, అక్టోబర్ 22 (ఆంధ్రపత్రిక):** మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నేత వంగవీటి రాధాకృష్ణ కొన్ని రోజుల క్రితం అస్వస్థతకు గురయ్యారు. అయితే మంగళవారం వంగవీటి రాధాను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పరామర్శించారు. ఇటీవల అస్వస్థతకు గురైన రాధాకృష్ణ కోలుకుంటున్నారు. ఢిల్లీ పర్యటన ముగించుకుని మంత్రి లోకేష్ విజయవాడకు చేరుకున్నారు. తాడేపల్లి మండలం ప్రాతూరులోని వంగవీటి రాధాకృష్ణ ఇంటికి వెళ్లి లోకేష్ పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని నారా లోకేష్ ఆకాంక్షించారు.

శ్రీ పద్మావతి చిన్నపిల్లల ఆసుపత్రి త్వరితగతిన

# పూర్తి చేయాలి

శ్రీ పద్మావతి చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులు పరిశీలించిన జేఈవో గౌతమి..





**తిరుమల,అక్టోబరు 21 (ఆంధ్రపత్రిక):** తిరుపతిలోని అలిపిరి జూపార్క్ రోడ్డులో నిర్మాణంలో ఉన్న శ్రీ పద్మావతి చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను టిటిడి జేఈవో గౌతమి మంగళవారం ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, టిటిడి ప్రతిష్టాత్మకంగా శ్రీ పద్మావతి చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఆరు అంతస్తులతో 50 వేల ఎస్ఎఫ్‌టీ విస్తీర్ణంలో నిర్మిస్తున్నట్లు తెలిపారు. 2025 మార్చి నాటికి పనులు పూర్తి చేసేందుకు అదనంగా కార్మికులను ఏర్పాటు చేసి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. టీటీడీ ఆధ్వర్యంలోని శ్రీ పద్మావతి చిన్నపిల్లల హృదయాలయం అద్భుతమైన సేవలు అందిస్తోందని, ఎంతో మంది పేదలు మెరుగైన గుండె వైద్యసేవలు పొందుతున్నారని చెప్పారు. నూతనంగా నిర్మించే చిన్నపిల్లల ఆసుపత్రిలో ఆధునిక వైద్య పరికరాలు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. అంతకుముందు ఆసుపత్రి నిర్మాణ పనులపై జేఈవో, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. తర్వాత జేఈవో ఆసుపత్రిలో జరుగుతున్న సివిల్, ఎలక్ట్రికల్ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. జేఈవో వెంట స్విమ్స్ డైరెక్టర్ డా.ఆర్‌వి కుమార్, సిఇ సత్యనారాయణ, పద్మావతి చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డైరెక్టర్ డా.శ్రీనాథ్ రెడ్డి, ఎస్ఈ ఎలక్ట్రికల్ వెంకటేశ్వర్లు, ఈఈలు కృష్ణారెడ్డి, మల్లికార్జున ప్రసాద్, ఇతర అధికారులు ఉన్నారు.

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh,
and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com